మహబూబ్‌నగర్ వార్త
నాగర్‌కర్నూల్ /వనపర్తి / జోగులాంబ గద్వాల /నారాయణపేట

# అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు సీట్లు కేటాయించాలి...

### టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డికి రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ వినతి...

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 30 ప్రభాతవార్త:**రాబోవు అసెంబ్లీ ఎన్నికల్లో ఆర్యవైశ్యులకు కాంగ్రెస్ పార్టీ నుంచి సీట్లు కేటాయించాలని బుధవారం టీపీసీసీ అధ్యక్షులు ఎనుముల రేవంత్‌రెడ్డిని హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అమరవాది లక్ష్మీనారాయణ, కార్యదర్శి కొండె మల్లిఖార్జున్, శంషాబాద్ గణేష్, రాష్ట్ర మహాసభ విద్యా కమిటీ చైర్మన్, మల్లిఖార్జున అన్న సత్రం చైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, ఇరుకుల రామకృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, వంగూరు మండల మహాసభ అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, మహాసభ మహిళా కోశాధికారి కల్వ సుజాతలు మర్యాద పూర్వకంగా కలిశారు. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తరుపు నుంచి ఆర్యవైశ్యులకు సీట్లు కేటాయించి వారికి అండగా నిలువాలని కోరుతూ రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందించారు. అనంతరం రేవంత్‌రెడ్డిని శాలువాలతో ఘనంగా సన్మానించారు. రేవంత్‌రెడ్డి సానుకూలంగా స్పందిస్తూ కాంగ్రెస్ పార్టీ అన్ని వర్గాల వారికి సమన్యాయం చేస్తుందని, కాంగ్రెస్ పార్టీలో ఆర్యవైశ్యులకు సముచిత స్థానం కల్పించడంతో అసెంబ్లీ ఎన్నికల్లో వైశ్యులకు సీట్లు కేటాయించి వారిని గెలిపించుకుంటామన్నారు.


రేవంత్‌రెడ్డికి వినతి పత్రం అందజేస్తున్న రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు, సభ్యులు

# మన ఉద్యోగాలు మనకే..!

- 105కు పైగా కంపెనీలు..10వేల ఉద్యోగాలు..
- సెప్టెంబర్ 2న మెగా జాబ్ మేళాకు సన్నాహాలు..
- మహబూబ్‌నగర్ శిల్పారామం వేదికగా నిర్వహణ
- ప్రత్యేక చర్యలు తీసుకున్న పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్

**స్థానిక యువతకు ఉద్యోగాల కల్పనే లక్ష్యంగా, అన్‌స్కిల్డ్ వారికి కూడా శిక్షణ ఇచ్చి ఉపాధి కల్పించే దిశగా, ఏకంగా 10వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు 105కు పైగా కంపెనీల్లో రూ.10వేల నుంచి లక్ష రూపాయల వరకు జీతాలు ఉండేలా నిరుద్యోగ యువతకు ఎక్సైజ్, పర్యాటక శాఖ మంత్రి వీ శ్రీనివాస్ గౌడ్ బంపర్ ఆఫర్ ప్రకటించారు..ఇందులో భాగంగా ఎల్లుండి(సెప్టెంబర్2) శనివారం మహబూబ్‌నగర్‌లోని శిల్పారామం వేదికగా మెగా జాబ్ మేళాకు శ్రీకారం చుట్టారు.**

***- మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 30, ప్రభాతవార్త***

మహబూబ్‌నగర్ నియోజకవర్గ యువతకు అండగా నిలిచేందుకు, ఉపాధి కల్పించేందుకు పర్యాటక శాఖ మంత్రి ముమ్మర చర్యలు తీసుకుంటున్నారు. ఇప్పటికే జాబ్ మేళా నిర్వహించి దాదాపు 3వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. తాజాగా మరో భారీ మెగా జాబ్ మేళా నిర్వహించేందుకు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా భాగంగా 10వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఇందుకుగానూ 105కు పైగా ఐటీ, ఫార్మా, సాఫ్ట్ వేర్, బ్యాంకింగ్, ఇంజినీరింగ్ లాంటి వివిధ రంగాలు, కంపెనీలు ఇంటర్వ్యూలు నిర్వహించి ఉద్యోగాలకు ఎంపిక చేసుకోనున్నాయి.

**స్థానికంగానే ఉద్యోగాలు..**

ఇప్పటి వరకు ఉద్యోగం, ఉపాధి కోసం ఇతర ప్రాంతాలకు వలస వెళ్లిన రోజుల నుంచి మెల్లగా పాలమూరు బయట పడుతున్నది. కూలీ పని నుంచి సాఫ్ట్‌వేర్ దాకా ఎక్కడో ఇతర ప్రాంతాలకు రాష్ట్రాలకు వెళ్లి ఉద్యోగాలు చేయాల్సిన పరిస్థితే ఉండేది. అయితే స్కిల్డ్ నుంచి అన్‌స్కిల్డ్ వారికి కూడా స్థానికంగానే ఉద్యోగాలు కల్పించేందుకు సర్కారు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నది. దివిటిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఐటీ టవర్‌లో వేలాది

| ఉద్యోగాల సంఖ్య | ప్రతినెలా జీతాలు |
|---|---|
| 14787 | రూ.10వేల నుంచి రూ.20వేలు |
| 395 | రూ.20వేల నుంచి రూ.30వేలు |
| 1027 | రూ.40వేల నుంచి రూ.50 వేలు |
| 20 | రూ.50వేల నుంచి రూ.70వేలు |
| **ఉద్యోగాలు** | **ఏడాది ప్యాకేజీ** |
| 175 | రూ.లక్షనుంచి రూ.2లక్షలు |
| 201 | రూ.2లక్షల నుంచి రూ.3లక్షలు |
| 147 | రూ.3లక్షల నుంచి రూ.5లక్షలు |
| 17 | రూ.5 నుంచి 8లక్షలు |
| 350 | రూ.14లక్షల నుంచి రూ.16లక్షలు |




ఉద్యోగాలు స్థానిక యువతకు కల్పించేందుకు మంత్రి శ్రీనివాస్‌గౌడ్ నడుం బిగించారు. రూ.10వేల కోట్ల పెట్టుబడులతో ఏర్పాటు కానున్న అమర్ రాజా లిథియం గిగా సెల్ కంపెనీలోనూ 10వేలకు పైగా ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు. ఒక్కసారి కంపెనీ లావాదేవీలు, పనులు ప్రారంభం కాగానే స్థానికంగా కూడా చాలా మార్పులు చోటుచేసుకోనున్నాయి. ప్రత్యక్షంగానే కాకుండా పరోక్షంగా కూడా వేలాది మందికి ఉపాధి దొరుకుతుంది.

**జాబ్ మేళాకు ఎవరు అర్హులు..**

సెప్టెంబర్ 2న నిర్వహించే జాబ్‌మేళాకు మహబూబ్‌నగర్ నియోజకవర్గానికి చెందిన యువకులు ఏడోతరగతి పాస్ అయిన వారి నుంచి డిగ్రీ, పీజీ, బీటెక్,ఎంటెక్,బీఫార్మసీ,ఎంఫార్మసీ,బీఏ, బీఎస్సీ, బీకాం, హోటల్ మేనేజ్‌మెంట్, ఎంబీఏ చేసిన వారు జాబ్ మేళాకు హాజరుకావాలని నిర్వాహకులు సూచిస్తున్నారు. అయిదే వారి వారి అర్హతలు, స్కిల్స్ ఆధారంగా రూ.10 నుంచి నెలకు రూ.లక్ష వరకు జీతాలు ఇచ్చే కంపెనీల్లో ఎంపికలు జరుగనున్నాయి.

**త్వరలో జిల్లా స్థాయి, ఉమ్మడి జిల్లా స్థాయిలో..**

ప్రస్తుతం వచ్చేనెల నిర్వహించే మెగా జాబ్ మేళాను మహబూబ్‌గర్ నియోజకవర్గానికి చెందిన యువతకు మాత్రమే అవకాశం కల్పించునున్నారు. అయితే అతి త్వరలే జిల్లా, ఉమ్మడి జిల్లా స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తామని మంత్రి శ్రీనివాస్‌గౌడ్ చెబుతున్నారు. స్థానికంగా దివిటిపల్లి వద్ద ఏర్పాటు చేసిన ఐటీ టవర్‌లో శాశ్వత ప్రాతిపదికన ట్రైనింగ్ సెంటర్ ఏర్పాటు చేసి యువతకు అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక శిక్షణ ఇచ్చి ఉద్యోగాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నారు.

**త్వరలో జిల్లా స్థాయిలో జాబ్ మేళా..**



జిల్లాలోని నిరుద్యోగ యువత నిరుత్సాహ పడొద్దు. అతి త్వరలో జిల్లా స్థాయిలో మెగా జాబ్ మేళా నిర్వహిస్తాం. స్కిల్డ్, అన్ స్కిల్డ్ వారిని ప్రత్యేక శిక్షణ ఇచ్చి స్థానికంగానే ఉద్యోగాలు కల్పిస్తాం. ఐటీ టవర్‌లో ప్రత్యేక శిక్షణా కేంద్రం ఏర్పా టు చేసి మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా ట్రైనింగ్ ఇస్తాం. స్థానిక యువతకు ఇక్కడే ఉద్యోగాలు కల్పించేలా చర్యలు తీసుకుంటున్నాం. తల్లిదండ్రులతో కలిసి ఇక్కడే ఉంటూ లక్షల జీతాలు సంపాదిస్తూ ఉద్యోగాలు చేసుకోవచ్చు. యువత మతిపిచ్చి మత్తులో పడి జీవితాలు నాశనం చేసుకోవద్దు. అప్రమత్తంగా ఉండాలి. ఉద్యోగాలు చేసుకుంటూ ప్రశాంత వాతావరణంలో జీవించేలా చర్యలు తీసుకుంటున్నాం. ఇతర ప్రాంతాల వారు మహబూబ్‌నగర్‌కు వచ్చి ఇక్కడే స్థిర పడేలా, అన్ని రకాల వసతులు కల్పిస్తున్నాం. మహబూబ్‌నగర్‌ను హైదరాబాద్ స్థాయిలో అన్ని వసతులు, షాపింగ్ మాల్స్‌తోపాటు పర్యాటకంగానూ మరింత అభివృద్ధి చేస్తాం.

**- ఎక్సైజ్,పర్యాటకశాఖ మంత్రి వీ శ్రీనివాస్‌గౌడ్**

# పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన...

### ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు

**అచ్చంపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:**అచ్చంపేట పట్టణంలోని 5,6,15,16 వార్డుల్లో రూ.1కోటి90లక్షలతో మున్సిపల్ చైర్మన్ ఎడ్ల నర్సింహ్మాగౌడ్ ఆయా వార్డుల కౌన్సిలర్లతో కలిసి అభివృద్ధి పనులకు ప్రభుత్వ విప్, అచ్చంపేట ఎమ్మెల్యే గువ్వల బాలరాజు శంకుస్థాపన చేశారు. 5వ వార్డులో రూ.40లక్షలు,6వవార్డులో రూ.60లక్షలు, 15వవార్డులో రూ.45లక్షలు, 16వ వార్డులో రూ.45లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజీ పనులకు భూమి పూజ చేసి శంకుస్థాపన పనులు చేపట్టారు.అనంతరం ఏర్పాటుచేసిన సమావేశంలో గువ్వలబాలరాజు మాట్లాడుతూ అచ్చంపేట పట్టణాన్ని అన్నిరంగాల్లో అభివృద్ధి పర్చేందుకు ప్రత్యేకదృష్టి సారించి,ముఖ్యమంత్రి కేసీఆర్ దృష్టికి ఎప్పటికప్పుడు తీసుకెళ్లి నిధులను మంజూరు చేయించి సంక్షేమాభివృద్ధికి పెద్దపీట వేస్తున్నామన్నారు. నియోజకవర్గాన్ని ఇప్పటికే అన్ని విధాలుగా ఎంతో అభివృద్ధి పరిచామని,నియోజకవర్గ ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకొని నేనున్నాననే భరోసాను కల్పిస్తూ ప్రజలతో మమేకమై పాలన కొనసాగిస్తున్నామన్నారు. కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి జిల్లా అధ్యక్షులు పోకల మనోహర్, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ అరుణ, మున్సిపల్ వైస్ చైర్మన్ శైలజ విష్ణువర్ధన్‌రెడ్డి, మండల సమన్వయ సమితి అధ్య క్షులు రాజేశ్వర్‌రెడ్డి, కౌన్సిలర్లు మనుపటేల్, రమేష్, లావణ్య వెంకటేష్ తదితరులు ఉన్నారు.


అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

# చదువు పట్ల ఆసక్తి పెరిగేలా విద్యాబ్యాసం చేయాలి..

### జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్

**పెబ్బేరు,ఆగస్టు 30,ప్రభాతవార్త :** విద్యార్థులకు ప్రాథమిక స్థాయిలోనే చదువు పట్ల ఆసక్తి పెరిగే విధంగా సరళమైన పద్ధతిలో విద్యాభ్యాసం చేయాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ సూచించారు. బుధవారం ఉదయం పెబ్బేరు మండలంలో పర్యటించి పాఠశాలల ఆకస్మిక తనిఖీ, మన ఊరు మనబడి పనులు, ఓటరు నమోదు కార్యక్రమాన్ని పరిశీలించారు.పెబ్బేరు మండలంలోని కిష్టారెడ్డి పేట ప్రాథమిక పాఠశాలను ఆకస్మికంగా సందర్శించారు. విద్యార్థుల హాజరు శాతం, పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాలు పంపిణీ శాతం, పిల్లలకు ఏకరూప దుస్తులు, పాఠ్యపుస్తకాల పంపిణీ పై వివరాలు అడిగి తెలుసుకున్నారు.బోర్డు పై అక్షరాలు, పదాలు రాసి విద్యార్థుల విద్యా ప్రమాణాలు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల హాజరు శాతం పెంచాలని ఉపాధ్యాయులను ఆదేశించారు. విద్యార్థులకు సులువుగా అర్థం అయ్యే రీతిలో వారితో మమేకమై విద్యాభ్యాసం చేయాలని అప్పుడే విద్యార్థులకు చదువు పట్ల చిన్నతనంలోనే ఆసక్తి పెరుగుతుందన్నారు.అనంతరం పెబ్బేరు మండలంలోని చెలిమిల్ల, యాపర్ల, గుమ్మడం తాండా, బున్యాదిపూర్, పెంచికల్ పాడు, జనుంపల్లి, రంగాపూర్ పోలింగ్ స్టేషన్లలో సుడిగాలి పర్యటన చేశారు. ప్రతి చోట బూత్ లెవల్ ఆగిసర్లతో మాట్లాడారు. ఇప్పటి వరకు ఫారం 6,7.8 ఎన్ని వచ్చాయి,ప్రజలు వచ్చి మీ దగ్గర ఉన్న ఓటరు జాబితా చూసుకుంటున్నారా లేదా, ఏమైనా ఫిర్యాదులు వచ్చాయా అని వివరాలు అడిగి తెలుసుకున్నారు.గ్రామంలో 18 సంవత్సరాల వయస్సు అక్టోబర్1,2023 నాటికి పూర్తి చేసుకుంటున్న లేదా ఆ పైన వయస్సు గల ప్రతి యువతను గుర్తించి ఓటరు జాబితాలో పేరు నమోదు చేయించాలనిఆదేశించారు.గుమ్మడం గ్రామంలో హెల్త్ సబ్ సెంటర్, మన ఊరు మన బడి నిర్మాణ పనులను పరిశీలించారు.నిర్మాణ పనులు నాణ్యతతో పాటు త్వరగా పూర్తి చేసేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.తహశీల్దార్లు, ఎంపీడీఓలు, ఇతర సిబ్బంది కలెక్టర్ వెంట ఉన్నారు.


పాఠశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్

# ఓట్లకోసం గడ్డితినే వ్యక్తి కెసిఆర్..!

### సమగ్రశిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల నిరసన కార్యక్రమానికి మద్దతు తెలిపిన బిజెపి జాతీయ ఉపాధ్యక్షురాలు డికె అరుణ

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 30 ప్రభాతవార్త :** గద్వాల జిల్లా కేంద్రంలోని విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయపరమైన డిమాండ్ల నిరసన కార్యక్రమంలో భాగంగా రాజీవ్ మార్గ్ దగ్గర స్మృతివనం ముందర నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా కార్యక్రమానికి హాజరై ఉద్యోగుల ధర్నాకు మద్దతు తెలిపిన డికె అరుణ ఈ సందర్భంగా డికె అరుణ మాట్లాడుతూ తెలంగాణ వస్తే కాంట్రాక్టు ఉద్యోగుల వ్యవస్థ ఉండదని పర్మినెంట్ చేస్తామని చెప్పిన కెసిఆర్ తెలంగాణలో ఎక్కడ చూసినా కాంట్రాక్టు వ్యవస్థ నడుస్తుందని గతంలో ఉన్న కాంట్రాక్టు వాళ్లను పర్మినెంట్ చేయలేదన్నారు. సమగ్ర శిక్ష ఉద్యోగులకు కేంద్ర ప్రభు త్వం వాటా 60శాతం తెలంగాణ ప్రభుత్వం వాటా 40 శాతం బడ్జెట్ ఉంటుందని కేంద్ర ప్రభుత్వం 60శాతం వాటా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఇస్తున్నారు. ఈ తెలంగాణ రాష్ట్రంలో ఎలాంటి వాటా లేకుండా ఉద్యోగులకు నెలనెల సరిగా జీతం పడిన పరిస్థితి ఏర్పడింది. కేంద్ర నిధులు వాడుకుని రాష్ట్ర ప్రభుత్వం ఏమి ఇవ్వకుండా కేంద్రం ఇస్తలేదని చెప్పి మాయమాటలు చెబుతున్నారు. ఉద్యోగులు రోడ్లపైకి వచ్చి ధర్నా చేస్తుంటే వాళ్లని ఇబ్బంది పెట్టి, భయపెట్టడం జరుగుతుందని పూర్తి ఇబ్బందిగా ఉంటే వాళ్లని పర్మినెంట్ చేస్తానని చెప్పి ఫొటోలు పెట్టి పాలు పోయించుకున్నారని అన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు రామచంద్రారెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గడ్డం కృష్ణారెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి ఎంకె సత్యం తదితరులు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న డికె అరుణ

# కాంట్రాక్టు ఉద్యోగుల కార్యక్రమానికి మద్దతు..

### కాంగ్రెస్ పార్టీ తాలూకా కోఆర్డినేటర్ జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ సరిత

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 30 ప్రభాతవార్త :** జోగులాంబ గద్వాల జిల్లాలోని విద్యాశాఖలో పని చేస్తున్న సమగ్ర శిక్ష కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయపరైన డిమాండ్ల సాధనకై రాజీవ్ మార్గ్, స్మృతివనం పక్కన నిర్వహిస్తున్న సమగ్ర శిక్ష ఉద్యోగుల ధర్నా కార్యక్రమానికి కాంగ్రెస్‌పార్టీ తాలూకా కోఆర్డినేటర్ జడ్పీ చైర్‌పర్సన్ సరిత తిరుపతయ్య హాజరై ఉద్యోగుల ధర్నాకు మద్దతు తెలి యజేశారు. ఈ సందర్భంగా జడ్పీ చైర్‌పర్సన్ సరిత మాట్లాడుతూ సమగ్ర శిక్ష రాష్ట్ర జెఏసి పిలుపులో భాగంగా ధర్నా చేస్తున్న కాంట్రాక్టు ఒప్పంద ఉద్యోగాల డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిశీలించి వారి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకుడు, మాజీ మార్కెట్ యార్డు చైర్మన్ లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అమరవాయి కృష్ణారెడ్డి, పూడూరు ఈశ్వర్, పెద్దపల్లి రాజశేఖర్‌రెడ్డి, బిఆర్ ఇమ్మానుయేల్, రాఘవేంద్రరెడ్డి, ఎల్కూర్ నర్సింహులు, తిమ్మప్ప, మల్దకల్ మధు, రహీం, రంజిత్, గార్లపాడు మల్లేష్ ఉన్నారు.


కాంట్రాక్టు ఉద్యోగుల నిరసనకు మద్దతు తెలుపుతున్న జడ్పీ చైర్‌పర్సన్

# ఎమ్మెల్యే అహంకారపూరితమైన మాటలను వెనక్కి తీసుకోవాలి..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 30 ప్రభాతవార్త:**ఇటీవల ఎమ్మెల్యే నిర్వహిస్తున్న పాదయాత్రలో సహనం కోల్పోయి అహంకారపూరితంగా చేసిన వ్యాఖ్యలను వెంటనే వెనక్కి తీసుకోవాలని మాజీ మంత్రి వర్యులు నాగం జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బాధ్యతాయుతమైన పదిలో ఉండి ఇలాంటి వ్యాఖ్యలు చేయడం సరికాదని, ప్రజాస్వామ్య ప్రభుత్వంలో ఉన్నమా లేక నియంత ప్రభుత్వంలో ఉన్నమా అని ఆయన ప్రశ్నించారు. మర్రి జనార్ధన్‌రెడ్డి ఓటమి భయంతోనే అసహనం కోల్పోయి ప్రజలపై విరుచుకు పడుతున్నారని ఆయన దుయ్యబట్టారు.బుధవారం నాగర్‌కర్నూల్ జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ తెచ్చుకున్నది నీళ్లు, నిధులు నియామకాల కోసం, ఎందరో విద్యార్థుల ఆత్మ బలిదానాలు చేసిన తర్వాత తెలంగాణ సిద్ధించిందని, అలాంటి తెలంగాణలో సీఎం కేసీఆర్ విద్యార్థుల పట్ల దుర్మార్గంగా ప్రవర్తిస్తున్న తీరును మార్చుకోవాలని, వెంటనే విద్యార్థులకు మెగా డీఎస్సీ పెట్టాలని డిమాండ్ చేశారు. ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి సీఈఓగా తనకు తాను బిరుదు తెచ్చుకున్నటువంటి, మతిభ్రమించి మర్రి అనే పేరుపోయి తిర్రి లేదా ఎర్రి నామకరణలు జిల్లా ప్రజలకు తనకు ఇస్తున్నారని తెలిపారు. మర్రి జనార్ధన్‌రెడ్డికి ఎమ్మెల్యేగా ఉండే అర్హత లేదు ఎందుకంటే రాజ్యాంగబద్ధంగా నియోజకవర్గ ప్రథమ పౌరుడుగా ఎన్నుకున్నారని, నియోజకవర్గానికి ఒక మార్గదర్శకుడిగా ఒక మమచి వాతావరణాన్ని కల్పిస్తూ అభివృద్ధి బాటలో నడిపించేది పోయి ఇలా చంపేస్తా, నరికేస్తా అని ఎమ్మెల్యేగా విధులను నిర్వహిస్తే ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని, పెను ప్రమాదం ఉంటుందని, వెంటనే ఎమ్మెల్యే పదవిని భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి నాగం జనార్ధన్‌రెడ్డి

# అలంపూర్‌లో మందకు బిఆర్ఎస్ టికెట్ కేటాయించాలి..

### తెలంగాణ ఉద్యమంలో క్రియాశీలక పాత్ర పోషించిన మాజీ ఎంపి మంద

**ఇటిక్యాల,ఆగస్టు 30 ప్రభాతవార్త :** అలంపూర్ నియోజకవర్గంలో 2023 డిసెంబర్ నెలలో జరిగే ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమ కాలం నుంచి అలాగే పార్లమెంటులో తెలంగాణబిల్లు పాస్ చేయించడంలో కీలక పాత్ర పోషించిన ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం కుటుంబానికి అలంపూర్ బిఆర్ఎస్ పార్టీ టికెట్ కేటాయించాలని నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ నేతలు కార్యకర్తలు బుధవారం మండలపరిధిలోని కొండేరు గ్రామంలోని మాజీ ఎంపి మంద జగన్నాథం నివాసంలో సమావేశమై డిమాండ్ చేశారు. 2012లో కాంగ్రెస్ ఎంపిగా ఉన్న తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం పార్టీని వీడి తెలంగాణ రాష్ట్రసాధనలో పార్లమెంటులో తెలంగాణ బిల్లు పాస్ చేసే సమయంలో పోరాడిన మాజీ ఎంపి మంద జగన్నాథం పార్టీ కోసం ఇప్పటివరకు పని చేస్తున్నారని 2018 ఎన్నికల్లో తెలంగాణ ఉద్యమంలో పాల్గొనని వ్యక్తికి టిఆర్ఎస్ టికెట్ కేటాయించారని అయినా ఆ ఎన్నికల్లో అబ్రహం గెలుపు కోసం మంద జగన్నాథం ఎంతో కృషి చేశారని నాయకులు,కార్యకర్తలు గుర్తు చేశారు. 2014 సమయంలో అలంపూర్ నియోజవర్గంలో మంద శ్రీనాథ్ టిఆర్ఎస్ పార్టీ నుండి ఎమ్మెల్యేగా పోటీచేసి 39 వేలకు పైగా ఓట్లు సాధించారని నాయకులు, కార్యకర్తలు గుర్తు చేశారు. ఈ సందర్భంగా ఢిల్లీ అధికార ప్రతినిధి, మాజీ ఎంపి మంద జగన్నాథం విలేఖరులు అడిగిన ప్రశ్నకు ఆయన సమాధానం ఇస్తూ దశాబ్ద కాలంపాటు తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు కోసం పార్లమెంటులో బిల్లు పాస్‌చేసే సమయంలో ఆంధ్ర ఎంపిలతో పోరాడిన వ్యక్తినని ముఖ్యమంత్రి కెసిఆర్ ఆదేశాల మేరకు ఇప్పటివరకు నడుచుకుంటున్నానని గతంలో రాజ్యసభ అవకాశం కల్పిస్తామని చెప్పిన ఇప్పటివరకు పార్టీ అవకాశం కల్పించలేదే అయినా పార్టీ కోసం పార్టీ పని చేస్తున్నానని త్వరలో జరిగే ఎన్నికల్లో తమకు బిఆర్ఎస్ టికెట్ కేటాయించాలని ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యే అబ్రహంకు నియోజకవర్గంలో వ్యతిరేకత ఉందని పార్టీ అధిష్టానం గుర్తించి తమకు అలంపూర్ బిఆర్స్ టికెట్ కేటాయించాలని లేనిపక్షంలో అలంపూర్ నియోజకవర్గంలోని ప్రజాభిప్రాయం మేరకు తన భవిష్యత్ కార్యాచరణ ఉంటుందని మాజీ ఎంపి మంద జగన్నాథం తెగేసి చెప్పారు.

# అభివృద్ధికి ఆకర్షితులై నిరంతరం చేరికలు..

**మహబూబ్‌నగర్‌బ్యూరో,ఆగస్టు 30 ప్రభాతవార్త:**అభివృద్ధి, సంక్షేమ పథకాలకు ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీలోకి నిరంతరంగా వలసలు కొనసాగుతున్నాయని ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి అన్నారు. ఇందులో భాగంగా మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల నియోజకవర్గం రాజాపూర్ మండలం కల్లెపల్లి గ్రామం నుండి కాంగ్రెస్ సర్పంచ్ చిన్న శ్రీశైలంతో సహా 20మంది, అగ్రహారం పొట్లపల్లి గ్రామం నుండి మాజీ డిప్యూటి సర్పంచ్‌తో పాటు 50 మంది, జడ్చర్ల మున్సిపాలిటీ 7వ వార్డు అబ్దుల్ కలాం కాలనీ నుండి 25 మంది ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారందరికి గులాబీ కండువాలు కప్పి బిఆర్ఎస్‌లోకి ఆహ్వానించారు.ఈసందర్భంగా బిఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు మా ట్లాడుతూ గత ప్రభుత్వాలు ఇంత పెద్ద ఎత్తున అభివృద్ధి సంక్షేమ పథకాలు ఎవరు అమలు చేయలేదని, గత తొమ్మిది ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధికి, అమలు పరచిన సంక్షేమ పథకాలకు ఆకర్షితులయ్యే పార్టీలో చేరినట్లు చెప్పారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రమశిక్షణ గల నాయకులకు పార్టీలో తప్పనిసరిగా గుర్తింపు ఉంటుందని, ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

**సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన ఎమ్మెల్యే డా.చర్లకోళ్ల లక్ష్మారెడ్డి**

జడ్చర్ల మున్సిపల్ పరిధి 14వ వార్డు నల్లకుంట నుండి రైల్వేట్రాక్ అండర్ బ్రిడ్జి వంకు రూ. 30 లక్షలతో సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేశారు. మున్సిపాలిటీలోని అన్ని వార్డుల్లో 100శాతం డ్రైనేజీలు నిర్మిస్తామని సిసి రోడ్లుపూర్తి చేస్తామని ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్పష్టం చేశారు. కార్యక్రమంలో జడ్పీ వైస్ చైర్మన్ కోడుగల్ యాదయ్య,మున్సిపల్ చైర్‌పర్సన్ దోరేపల్లి లక్ష్మి రవిందర్,ముడా డైరెక్టర్లు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు, టిఆర్ఎస్ మండలాల అధ్యక్షులు శ్రీశైలం యాదవ్, శ్రీకాంత్, ఇమ్ము, సుదర్శన్, నాగిరెడ్డి, పిట్టల మురళి, రామ్మోహన్ పాల్గొన్నారు.


సిసి రోడ్డు పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే

# అన్నాచెల్లెలి ప్రేమానురాగాలకు ప్రతీక..!

- ఆత్మీయ బంధాన్ రక్షా బంధన్
- వెలిసిన రాఖీ దుకాణాలు
- మార్కెట్‌లో సరికొత్త డిజైన్లు
- ఆకట్టుకుంటున్న స్టోన్స్ రాఖీలు
- నేడే రక్షా బంధన్



**అచ్చంపేట, ఆగస్టు 30, ప్రభాతవార్త:దూర దేశన ఉన్న అన్నాచెల్లెల, అక్కతమ్ముళ్లకు రక్షాబంధన్ కట్టి ప్రేమానురాగాలను పంచుకునేందుకు నేటి నుంచే సిద్ధమవు తున్నారు. హిందు సంప్రాదాయ పండుగల్లో బంధాలను, బంధుత్వాలను, అన్నా చెల్లెళ్ల, అక్కాతమ్ముళ్ల ప్రేమానురాగాలను చాటి చెప్పేది రాఖీ పండుగ ఒక్కటే. అంతటి పవిత్రమైన ప్రాధాన్యత కలిగిన రాఖీ పౌర్ణమి శ్రావణమాసంలో వచ్చే పౌర్ణమి రోజు జరుపుకోవడం అనాధిగా వస్తున్న సంప్రదాయం. అన్నాచెల్లెళ్లు, అక్కాతమ్ముడు, చిన్న పెద్ద అనే తారతమ్యం లేకుండా అప్యాయతలను పెంచేది రాఖీ పండుగ. సమాజంలోని సంబంధ బంధ్యావాలను రక్షించేది, అనుబంధం, అప్యాయతలకు మారుపేరుగా నిలిచి బంధువుల మధ్య సత్సంబంధాలను మెరుగుపరుస్తుంది. సోదర సోదరీమణుల రక్తసంబంధాన్ని కల కాలం నిలిపేది ఈ రక్షా బంధన్. ఈ పండుగ రోజున అక్కాచెల్లెళ్లు, అక్కాతమ్ముళ్లకు రాఖీలను కట్టుకొని వారిపైన ఆత్మీయతను చాటి చెబుతారు. రాఖీని కట్టుకున్న సోదరులు బహుమతులతో తమ ప్రేమను చాటుతారు. నేడు రాఖీ పండుగను నిర్వహించుకునేందుకు ప్రజలు సంసిద్ధమవుతున్నారు. పట్టణ, నగర ప్రాంతాల మార్కెట్‌లలో రాఖీ పండుగ సందర్భంగా ప్రత్యేక రాఖీలతో సందడిగా మారాయి. వినియోగదారులను ఆకట్టుకునే విధంగా సరికొత్త రాఖీలు మార్కెట్‌లో వ్యాపారులు అమ్మకానికి సిద్ధంగా ఉంచారు. గురువారం జరుపుకునే రాఖీ పండుగ విశిష్టతపై ప్రభాతవార్త ప్రత్యేక కథనం.**

**రాఖీ పండుగ విశిష్టత.**

రక్షా బంధన్ అనేది కేవలం అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్లు కట్టుకునేది కాదు. రక్షా బంధన్ ద్వారా నీకు నేను, నాకు నువ్వు అనే రక్షా కల్పించాలనే ప్రతిజ్ఞ, ఆత్మీయులకు భరోసా కల్పించడం కోసమని ధర్మశాస్త్రం చెబుతుంది. రాజుల వంశాల నుంచి ఈ పండుగ ప్రారంభమైనట్లు పురాణాలు చెబుతున్నాయి. రాజ వంశీయులు ఇబ్బందులు, ప్రమాదాలు కలుగుతాయనే కారణంగా వాటి నుంచి రక్షణ పొందడానికి కట్టుకునే అనవాయితీ మించి ఈ రక్షా బంధన్ వచ్చినట్లు తెలుస్తుంది. పురాణ కాలంలో రాజులు యుద్ధలకు వెళ్లే ముందు, ఏదైనా కార్యం తలపెట్టే ముందు రక్షాను కట్టుకొని ఆ తర్వాత కార్యాలను మొదలు పెట్టి గెలు పొందే వారు. రాఖీ పౌర్ణమి రోజు కట్టే రక్షలో అసామాన్యమైన విష్ణు శక్తి ఉంటుందని ప్రజల ప్రగాఢ విశ్వాసం. నేటి యుగంలో అన్నాచెల్లెళ్లు, అక్కా తమ్ముళ్లు మాత్రమే రాఖీలను కట్టుకుంటున్నారు. పూర్వ కాలంలో భర్తకు భార్య రక్షణ కోసం రాఖీని కట్టేది. దేవ, దానవా యుద్ధంలో ఇంద్రుడికి విజయం కలుగాలని షచీదేవీ రక్షా కడుతుంది. చరిత్ర విషయానికొస్తే పురుషోత్తముడితో తలపడటానికి సిద్ధంగా ఉన్న అలెగ్జాండర్ విషయం తెలుసుకున్న అలెగ్జాండర్ భార్య రుక్సాన బేగం పురుషోత్తముడి ఆశ్రయం కోరి రాఖీ కడుతుంది. దీనికి బహుమానం తన భర్త ప్రాణాలను కాపాడమని కోరుతుంది. తన చేతికి ఉన్న రక్ష కారణంగా అలెగ్జాండర్‌ను చంపకుండా వదిలేస్తాడు పురుషోత్తముడు. కులమతాలకు అతీతంగా అనాటి కాలంలోనే అంతటి విశిష్టతను సంపాదించుకున్న రాఖీ పండుగను నేటి యుగంలోను మహిళలు అత్యంత వైభవంగా జరుపుకుంటున్నారు.

**రాఖీని ఎప్పుడు కట్టాలి.**

సంప్రదాయం ప్రకారం ప్రొద్దునే లేని తలంటూ స్నానం ఆచరించి రక్షను పూజించాలి. ఆ తర్వాత అన్నదమ్ముళ్లకు నుదుటిన తిలకం పెట్టాలి. శ్రావణ పౌర్ణమి రోజున మధ్యాహ్న సమయంలో రాఖీ కట్టాలని శాస్త్రాలు చెబుతున్నాయి. ఆ తర్వాత నోరు తీపి చేయడం సంప్రదాయం. మనం చేసే ప్రతి ప్రనికి కర్మ సాక్షి ఆ సూర్యనారాయణుడు మధ్యాహ్న వేళ సూర్య కిరణాల తాకిడి ఎక్కువగా ఉంటుంది. అంతటి తేజస్సు రాఖీలో ఇమిడి ఉంటుందని, ఆ సమయంలోనే రాఖీని కట్టాలనేది శాస్త్రం చెబుతుంది. ఇది ఇలా ఉండగా - మిగతా2లో..

## అనురాగం, అనుబంధాలకు ప్రతీక రక్షాబంధన్..

**నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్**

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 30 ప్రభాతవార్త:**మానవీయ సంబంధాలను పటిష్టం చేస్తూ ప్రేమానురాగాలను పంచడమే రక్షాబంధన్ ఉద్దేశ్యమని నాగర్‌కర్నూల్ జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్ అన్నారు. రక్షాబంధన్‌ను పురస్కరించుకొని బుధవారం నాగర్‌కర్నూల్ శిశుమందిర్ పాఠశాల విద్యార్థులు సమీకృత కలెక్టరేట్ కార్యాలయానికి వెళ్లి జిల్లా కలెక్టర్ పి.ఉదయ్‌కుమార్‌తో పాటుఇక్కడ పని చేస్తున్న ఉద్యోగులందరికి రాచకట్టి ప్రేమను పంచుకున్నారు.అనురాగం, అప్యాయత, అనుబంధాలను పంచేదే రాఖీపండుగ అని కలెక్టర్ అభివర్ణించారు.సోదర,సోదరీల అనుబంధానికి గుర్తుగా మాత్రమే కాకుండా ఆత్మీయుల మధ్య కూడా ఐకమత్యానికి పరస్పర చిహ్నంగా రాఖీ పౌర్ణమి పండుగ చేసుకుంటారని కలెక్టర్ అన్నారు. విద్యార్థులు నైతిక విలువలతో విద్యలో రాణించి భావి భారత పౌరులుగా ఎదగాలని కలెక్టర్ పిలుపునిచ్చారు. రాఖీ పౌర్ణమి సందర్భంగా జిల్లా ప్రజలకు కలెక్టర్‌రక్షాబంధన్ శుభాకాంక్షలు తెలిపారు. పవిత్రమైన సోదరి భావాన్ని బలోపేతం చేసే పండుగ రాఖీ అని, దేశ సంస్కృతి, సంప్రదాయాల్లో ఇది గొప్ప ఆచారమని, ప్రజల మధ్య సోదరభావం మరింతగా విరిసిల్లాలని జిల్లా కలెక్టర్ ఉదయ్‌కుమార్ అకాంక్షించారు. రక్షాబంధన్ వేడుకల్లో శిశుమందిర్ టీచర్లు, విద్యార్థులు పాల్గొన్నారు.



## మత్స్యకార సొసైటీ అధ్యక్షుడిగా ఎర్రవోలు శ్రీను

**వంగూరు, ఆగస్టు 30 ప్రభాతవార్త:**వంగూరు పట్టణ మత్స్యకార సొసైటీ అధ్యక్షులుగా ఎర్రవోలు శ్రీను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ప్రధాన కార్యదర్శిగా నారమోని రాజు, ఉపాధ్యక్షులుగా పురుగుల కుమార్‌లను ఎన్నుకున్నారు. బుధవారం ముదిరాజ్ భవన్‌లో నిర్వహించిన ఎన్నికల్లో 9 మంది డైరెక్టర్లకు గాను 8 మంది డైరెక్టర్లు ఎర్రవోలు శ్రీను అభ్యర్థిత్వాన్ని కైవసం చేసుకోగా ఎన్నికల అధికారులు 9 డైరెక్టర్ల ఎన్నిక ప్రక్రియను పూర్తి చేశారు. దీంతో 8 మంది డైరెక్టర్లు శ్రీనుకు మద్దతు తెలుపడంతో అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి, ఉపాధ్యక్షులును ఏకగ్రీవంగా ఎన్నుకొని వారిని శాలువాలతో సన్మానించారు. నూతనంగా ఎన్నికైన ఎర్రవోలు శ్రీను మాట్లాడుతూ మత్స్యకార ద్వారా మంజూరయ్యే పథకాలను ముదిరాజ్‌లకు అందేలా చొరవ తీసుకుంటానన్నారు. మత్స్యకార సొసైటీలో ఏర్పడిన సమస్యలను పరిష్కరించేందుకు సభ్యుల సహకారంతో కృషి చేస్తానన్నారు. ఎంపిక కాబడిన డైరెక్టర్లు శివశంకర్, శ్రీశైలం, చంద్రశేఖర్, రాము, సత్యనారాయణ, వెంకటేష్ తదితరులు ఉన్నారు.



## తాగునీటి కోసం రోడ్డెక్కిన కాలనీవాసులు..

**అమరచింత: ఆగస్టు 30: ప్రభాతవార్త :**అమరచింత మున్సిపల్ కేంద్రంలో బీసీ కాలనీవాసులకు తాగునీటి నీ పరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం బస్టాండులో రోడ్డు పై ధర్నా నిర్వహించారు. ఈ సందర్బంగా కాలనీ వాసులు, నాగరాజ్, తోకలి పద్మ, కాజా, రఘు మాట్లాడుతూ, బీసీ కాలనీకి గత ఆరు నెలలుగా త్రాగునీరు లేక ఇబ్బందులు పడుతున్నామని బీసీ కాలనీకి త్రాగునీరు సరఫరా చేయాలని అనేకసార్లు మున్సిపల్ అధికారులకు విన్నవించిన పట్టించుకోవడంలేదని వారు తెలిపారు. బీసీ కాలనీకి త్రాగునీటి కోసం విద్యుత్ మోటార్ ఏర్పాటు చేసిన మోటార్ రిపేరు కావడంతో మున్సిపల్ అధికారులు విద్యుత్ మోటార్ రిపేర్ చేయకపోవడం వల్ల త్రాగునీరు రావడంలేదని వారన్నారు. రోడ్డుపై బీసీ కాలనీవాసులు త్రాగునీటి కోసం రెండు గంటలు ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న మున్సిపల్ సిబ్బంది చేరుకొని ఆందోళనకారుల కు గురువారం వరకు విద్యుత్ మోటర్ రిపేరు చేసి బీసీ కాలనీవాసులకు తాగునీటి ని సరఫరా చేస్తామని వారు హామీ ఇచ్చారు. తాగునీటి కోసం రెండు గంటలు రోడ్డుపై ధర్నా చేయడం వల్ల బస్సులు, ప్రయాణికులు ఇబ్బందులు పడ్డారు.



## రాపిడ్ యాక్షన్ ఫోర్స్‌తో శాంతి ర్యాలీ : సిఐ రామ్‌లాల్

**ఉట్కూర్,ఆగస్టు 30 ప్రభాతవార్త :** ఉట్కూర్ మండల కేంద్రంలో రాబోయే ఎన్నికలు, గణేష్ పండుగ సందర్భంగా రాపిడ్ యాక్షన్ (ఆర్ఎఎఫ్) ఫోర్స్, పోలీసులతో ఫ్లగ్‌మార్చ్ నిర్వహించం జరిగింది. ప్రజల భద్రతపై భరోసా కల్పించడానికి ఫ్లగ్ మార్చ్‌ను నిర్వహించడం జరిగిందని సిఐ రామ్‌లాల్ తెలిపారు. ఈ ఫ్లాగ్ మార్చ్ అంబేద్కర్ చౌరస్తా నుండి ఈశ్వర్ దేవాలయం, వివేకానంద చౌరస్తా, ప్రభుత్వ ఆసుపత్రి నుండి, హనుమాన్ టెంపుల్, పంచ మసీద్, ఎల్బీనగర్, భవాని మందిర్, బిజెపి కార్యాలయం నుండి అంబేద్కర్ చౌరస్తా వరకు నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ మండల కమ్యూనిటీ సెన్సిటివ్ కావున రాబోయే ఎన్నికలు,వివిధ పండుగలు (గణేష్, మిలాద్ ఉన్‌నబి) ఉన్నందున మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రజలకు భరోసా కల్పించడానికి వీధులలో రూట్ మార్చ్ నిర్వహించడం జరిగిందని సిఐ తెలిపారు. కార్యక్రమంలో సిఐలు రామ్‌లాల్, రాబిన్ బాబు, సూరజ్, ఎస్సై గోకరి, ఆర్ఎఎఫ్ ఫోర్స్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## గొర్రెలను పంపిణీ చేసిన ఎంపిపి..

**కోయిల్‌కొండ,ఆగస్టు 30 ప్రభాతవార్త :** యాదవ సోదరులు ఆర్థికంగా ఎదిగేందుకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గొర్రెల పంపణీ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎంపిపి శశికళ భీంరెడ్డి అన్నారు. బుధవారం మండలం లోని కేవవాపూర్, కాజీపూర్ తదితర గ్రామాలలో యాదవ సోదరులకు ఎంపిపి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డిలు గొర్రెలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల ప్రజా సంక్షేమం కోసం కృషి చేస్తుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో బడుగు, బలహీన వర్గాల సంక్షేమము కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ఆదుకోవడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో కోయిల్‌కొండ సర్పంచ్, మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు బి. కృష్ణ, మండల సింగిల్‌విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు సమన్వయకర్త మల్లయ్య యాదవ్, రైతు కమిటి సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి,మండల టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మోదీపూర్ రవి, కేశవాపూర్ ఎంపిటిసి శ్రీధర్ కిశోర్, కేశవాపూర్ సర్పంచ్ బత్తుల మొగులయ్య, ఖాజీపూర్ సర్పంచ్ కల్పన బచ్చిరెడ్డి, పారుపల్లి సర్పంచ్ మాణిక్యమ్మ, యాదయ్య యాదవ్, వైస్ ఎంపిపి బి. కృష్ణయ్య యాదవ్, మండల టిఆర్ఎస్ పార్టీ యువత విభాగం అధ్యక్షులు లక్కి లక్ష్మినారాయణగౌడ్, మండల పశు వైద్యాధికారి డా. రేవంత్ తదితరులు పాల్గొన్నారు.



## అన్నాచెల్లెలి ప్రేమానురాగాలకు ప్రతీక..!

వివాహాలు అయిన ఆడపడుచులు తమ పుట్టింటికి వెళ్లి అన్నలకు, తమ్ముళ్లకు రాఖీ కట్టుకోవడం మన ఆచారంగా చెప్పుకోవచ్చు.

**ఆకట్టుకునే విధంగా సరికొత్త డిజైన్లలో రాఖీలు..**

సోదర సోదరీమణుల్లో అప్యాయతను పెంపొందించే రాఖీ పండుగను జరుపుకునేందుకు ప్రజలు సన్నద్ధమయ్యారు. రాఖీలను కొనుగోలు చేసేందుకు సోదరీమణులు దుకాణాల వద్ద బారులు తీరుతున్నారు. రాఖీ పండుగ సందర్భంగా మార్కెట్‌లో కొత్త కొత్త డిజైన్లతో కూడిన రాఖీలు అందుబాటులోకి వచ్చాయి. దూది రాఖీల నుంచి మొదలుకొని స్టోన్స్‌తో తయారు చేసిన రాఖీలు, వెండి రాఖీలు బాగా దర్శనమిస్తున్నాయి. అంతే కాకుండా వెండితో తయారు చేసిన రాఖీలు సైతం మార్కెట్‌లో విక్రయాలకు సిద్ధంగా ఉన్నాయి. రూ.5ల నుంచి మొదలు కొని రూ.500ల వరకు రాఖీలు అందుబాటులో ఉన్నాయి. చిన్నారుల కోసం చోటా భీం, స్పైడర్‌మెన్, బెన్‌టెన్, కార్లు, మోటర్‌బైక్‌ల వంటి బొమ్మలతో కూడిన రాఖీలను ప్రత్యేకంగా తయారు చేసి విక్రయానికి సిద్ధంగా ఉంచారు. ఇవే కాకుండా రంగు రంగుల కలర్లతో కూడిన లైటింగ్ రాఖీలు కూడా సిద్ధంగా ఉన్నాయి. ఇది వరకు బ్యాంగిల్స్ షాపులలో మాత్రమే రాఖీలు ఉండగా, ప్రస్తుతం ప్రత్యేకంగా స్టాళ్లు, దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు జరిపిస్తున్నారు.



# పేద ఆర్యవైశ్యులకు కార్పొరేషన్ ఏర్పాటు చేస్తా...

### - కార్పొరేషన్‌కు అవసరమైన నిధులు కేటాయిస్తా... - టీపీసీసీ అధ్యక్షులు ఏనుముల రేవంత్‌రెడ్డి

**నాగర్‌కర్నూల్‌ప్రతినిధి,ఆగస్టు30 ప్రభాతవార్త:**ఆర్యవైశ్యులది న్యాయమైన కోరిక అని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాఆనే పేద ఆర్యవైశ్యుల అభ్యున్నతికై కార్పొరేషన్ ఏర్పాటు చేసి అవసరమైన నిధులు కేటాయించి ఆర్యవైశ్యులను ఆదుకుంటానని టీపీసీసీ అధ్యక్షులు ఏనుముల రేవంత్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం హైదరాబాద్‌లోని ఆయన నివాసంలో రాష్ట్ర ఆర్యవైశ్య మహాసభ అమరవాది లక్ష్మీనారాయణ, కార్యదర్శి కొండె మల్లిఖార్జున్, శంషాబాద్ గణేష్, రాష్ట్ర మహాసభ విద్యా కమిటీ ఛైర్మన్, మల్లిఖార్జున అన్న సత్రం ఛైర్మన్ మిడిదొడ్డి శ్యాంసుందర్, ఇరుకుల రామకృష్ణ, నాగర్‌కర్నూల్ జిల్లా ఆర్యవైశ్య మహాసభ అధ్యక్షులు బచ్చు రామకృష్ణ, వంగూరు మండల మహాసభ అధ్యక్షులు మేడిశెట్టి సురేష్, మహాసభ మహిళా కోశాధికారి కల్వ సుజాతలు మర్యాద పూర్వకంగా కలిసి శాలువాలతో ఘనంగా సన్మానించారు. రాఖీ పర్వదినాన్ని పురస్కరించుకొని కల్వ సుజాత రేవంత్‌రెడ్డికి రాఖీ కట్టి శుభాకాంక్షలు తెలియజేశారు. పేద, మధ్య తరగతి ఆర్యవైశ్యులు ఎదుర్కొంటున్న సమస్యలను రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. కార్పొరేషన్ ఏర్పాటుతోనే సమస్యలకు పరిష్కారం లభిస్తుందని సూచించారు. స్పందించిన రేవంత్‌రెడ్డి అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ మెనిఫెస్టోలో కార్పొరేషన్ ఏర్పాటు అంశాన్ని చేర్చుతామని హామీ ఇచ్చారు.పార్టీ అధికారంలోకి రాగానే ఆర్యవైశ్యుల న్యాయమైన కోరిక అయినటువంటి కార్పొరేషన్‌ను ఏర్పాటు చేసి వారికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు.



: రేవంత్‌రెడ్డికి రాఖీ కడుతున్న కల్వ సుజాత



ఆర్యవైశ్యులతో మాట్లాడుతున్న టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి

## రైతు చట్టాలపై రైతులు అవగాహన కలిగి ఉండాలి..

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి,ఆగస్టు 30 ప్రభాతవార్త:** రైతులు భూముల క్రయ విక్రయాలు, విత్తనాలు కొనుగోలు విషయంలో తగు జాగ్రత్తలు పాటించాలని సీనియర్ సివిల్ జడ్జీ జిల్లా న్యాయ సేవ సంస్థ కార్యదర్శి జి.సబిత అన్నారు. బుధవారం బిజినపల్లి మండలం మహాదేవునిపేట గ్రామంలో బీసీ కమ్యూనిటీ హాల్‌లో జిల్లా న్యాయ సేవా సంస్థ ఆధ్వర ంలో రైతులకు న్యాయ విజ్ఞాన సదస్సును ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడుతూ రైతులు భూముల క్రయ, విక్రయాలు చేసుకున్నప్పుడు సాదా కాగితాలపైన రాసుకొని అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, కోర్టులో దాదాపు 200కు పైగా సాదాబైనామా కేసులు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. ఇట్టి సాదా కాగితాలు కోర్టులో చెల్లుబాటు కావని, తప్పనిసరిగా భూముల క్రయ, విక్రయాలను, భాగా పరిష్కారాలను మద్దులతో కూడిన రిజిస్ట్రేషన్ ద్వారానే కొనుగోలు చేయాలని సూచించారు. స్త్రీలకు సమాన ఆస్తి హక్కు అనుచట్టం 1985 నుంచి అమలులో ఉన్నప్పటికి తెలంగాణలో 2005 నుంచి అమలవుతుందన్నారు. ఆడపిల్లలకు ఆస్తిలో వాటా ఇవ్వకుండా సాదా కాగితాల ద్వారా కొడుకులకు మాత్రమే పంచినప్పుడు అట్టి పంపకం కోర్టులో చెల్లుబాటు కాదని, రిజిస్ట్రేషన్ ద్వారా పంచినట్లైతై చెల్లుబాటు అవుతుందన్నారు. జీపీఎ ద్వారా ఇచ్చిన ఆస్తులు వారు బ్రతికి ఉన్నంత కాలం వారే అనుభవించుటకు హక్కు కలిగి ఉంటారని, వారసులకు జీపీఎ ద్వారా వచ్చిన ఆస్తులపై ఎలాంటి హక్కు ఉండదు కావున రిజిస్ట్రేషన్ ద్వారా కొనుగోలు చేసి సమస్యలు రాకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు న్యాయ స్థానాల్లో పెండింగ్‌లో ఉన్న కేసుల పరిష్కారానికి లీగల్ సర్వీసెస్ అథారిటీ ద్వారా తేదీ:09-09-2023 నాడు జిల్లా లోక్ అదాలత్ నిర్వహిస్తున్నామని, ఈ లోక్ అదాలత్‌లో భూ తగాదాలు కాని లీగల్‌గా ఎలాంటి తగాదాలు ఉన్న అందులో రాజీ చేసుకోవడానికి ముందుకు వచ్చి పరిష్కరించుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జూనియర్ న్యాయమూర్తులు ఎ.ప్రవీణ్‌కుమార్, మౌనిక, సీనియర్ న్యాయవాదులు మధుసూదన్‌రావు, శ్యాంప్రసాద్‌రావు, సత్యనారాయణరావు, బాబు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు రఘునాథ్‌రావు, శ్రీరాం, రామచంద్రయ్య, న్యాయసేవా విభాగం సిబ్బంది దేవిక, కేశవరెడ్డి, గ్రామ సర్పంచ్ రాజేందర్‌రెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ గోపాల్‌నాయక్, చిన్యనాయక్, శంకర్, రైతులు తదితరులు ఉన్నారు.



రైతు చట్టాలతో అవగాహన కల్పిస్తున్న సీనియర్ సివిల్ జడ్జి సబిత

## నోరు అదుపులో పెట్టుకుని మాట్లాడితే బాగుంటుంది..

**కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూర్ లక్ష్మణ్**

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు30 ప్రభాతవార్త:**పట్టణంలోని టీఎన్జీఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూరు లక్ష్మణ్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి పిలుపు మేరకు తిరగబడదాం తరిమికొడదాం కార్యక్రమాన్ని భుజ స్కందాలపై వేసుకుని గ్రామ గ్రామానికి తాలూకా కోఆర్డినేటర్ జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత నాయకత్వంలో చేపడుతున్న కార్యక్రమానికి ప్రజలు బ్రహ్మరథం పడుతూ రోజు రోజుకు ప్రజలలో ఆదరణ పొందుతున్న మా నాయకురాలుని అధికార పార్టీ నాయకులు ఎదుర్కోలేక కాంగ్రెస్ పార్టీ టిపిసిసి మాజీ కార్యదర్శి విజయ్‌కుమార్‌ను పావుగా వాడుకుంటున్నారని ప్రజలందరు గమనిస్తున్నారు. తప్పుడు ఆరోపణలు సరికాదు తమ్ముడు విజయ్‌కుమార్. గంజిపేట శంకర్, పటేల్ ప్రభాకర్‌రెడ్డిలు ఓటు బ్యాంకుఉన్న లీడర్లు, వారికంటే ఎక్కువ ఊహించుకుంటున్నావ్ అది నీ భ్రమ, వాటి నుండి బయటపడితే నిజాలు తెలుస్తాయి. వారికంటే ముందునీవే కాంగ్రెస్ పార్టీ లీడర్ అయినట్లు ఊహించుకుని వ్యవహరిస్తున్నావు. ఏది పడితే అది మాట్లాడుతూ నీకు, నీ ఫెక్సీలకు, నీ ర్యాలీకి సంబంధం లేదని జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత తిరు తపయ్యను, బండ్ల చంద్రశేఖర్‌రెడ్డిని విమర్శించడం సమంజసం కాదు. అది నీ విజ్ఞతకే వదిలేస్తున్నాం. నిజం నిదానంగా బయట పడుతుంది. కానీ నీ మాటలను బట్టి చేస్తూ అధికార పార్టీకి కోవర్టుగా పని చేస్తున్నావని ప్రత్యక్షంగా అర్థం అవుతుంది. ఇది మంచి పద్ధతి కాదు. ప్రజలు నవ్వుకోకముందే రాజకీయ నడక నేర్చుకో. ప్రజలు విమర్శించక ముందే వినయం నేర్చుకో. నీవు ఎవరో తెలియ దు కాబట్టే నీ ఫ్లెక్సీలు ఏర్పాటు చేసుకుని నువ్వే హీరోగా ఫీల్ అవుతున్నావు ఇది నీ ఇష్టం. నీ వ్యక్తిగతం కాని శంకర్, పటేల్ కంటేనువ్వు తోపువి కాదు. మొన్న జరిగిన ర్యాలీని మొత్తం హైజాక్ చేసి పేరు పొందాలని చూశావ్. నీవే ప్రత్యేకంగా ఫొటో,వీడియో గ్రాఫర్ ఏర్పాటు చేసుకుని నీ కాడికే పబ్లిసిటి పొందావు.నువ్వు సీనియర్ కాదు పటేల్ లేదాశంకర్ తరువాతే నువ్వు అనే విషయం తెలుసుకుని పని చేసేన బాగుంటుంది. విలేఖరుల సమావేశంలో బిఆర్ ఇమ్మానుయేల్, మల్దకల్ మధు,అనంతపురం,ఇమ్మానుయేల్,రఘు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కాంగ్రెస్ పార్టీ
మాజీ అధికార ప్రతినిధి శెట్టి ఆత్మకూర్ లక్ష్మణ్

## మా కొలువులు మాకు ఇవ్వండి లేదంటే ప్రభుత్వాన్ని గద్దెదింపుతాం..

**డీఎస్సీ అభ్యర్థుల న్యాయ పోరాటానికి బహుజనసేన గద్వాల జిల్లా కమిటి సంపూర్ణ మద్దతు**

**గద్వాల ప్రతినిధి,ఆగస్టు 30 ప్రభాతవార్త :** మా కొలువులు మాకు ఇవ్వండి లేకుంటే ప్రభుత్వాన్ని గద్దె దింపుతాం, నిరుద్యోగుల సత్తా ఏంటో చూపిస్తాం అంటున్న డీఎస్సీ అభ్యర్థుల న్యాయ పోరాటానికి బహుజనసేన, గద్వాల జిల్లా కమిటి సంపూర్ణ మద్దతును తెలియజేస్తుంది.బహుజన సేవ, గద్వాల జిల్లా అధ్యక్షులు బీరెల్లి దానయ్య మాట్లాడుతూ న్యాయపోరాటం చేస్తున్న డీఎస్సీ అభ్యర్థులపై జరిపిన లాఠీఛార్జిని (బహుజన సేన) తీవ్రంగా ఖండిస్తుంది. జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ కెసిఆర్ ప్రభుత్వం నిరుద్యోగులకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోకుండా ప్రభుత్వం ఇచ్చిన నివేదిక ప్రకారం లక్ష 91 వేల ఖాళీ ఉపాధ్యాయ పోస్టులు15,500 అని మీరే అసెంబ్లీసాక్షిగా చెప్పి తీరా ఇప్పుడు పూర్తి స్థాయిలో నోటిఫికేషన్ విడుదల చేయకుండా నామమాత్రపు, కంటి తుడుపుగా నోటిఫికేషన్ ఇవ్వడం అంటే నిరుద్యోగులను లేదా డీఎస్సీ అభ్యర్థులను మోసం చేయడమే కాక, తీరని అన్యాయం చేస్తున్నారన్నారు. రాష్ట్ర ప్రభుత్వాన్ని న్యాయ పోరాటం చేస్తున్న అభ్యర్థులపై విచక్షణారహితంగా పోలీసులచే దాడి చేయించడం సిగ్గుమాలిన చర్యగా అభివర్ణిస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఖాళీగా ఉన్న 13,500 డీఎస్సీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు జిల్లా అధ్యక్షులు హాలీంపాషా, బహుజన సేన నాయకులు వీరేష్,మనోహర్, రవి, కర్ణాకర్,ఆశిష్,అర్జున్,రాకేష్,రంజిత్,వీరేంద్ర పాల్గొన్నారు.



డీఎస్సీ అభ్యర్థుల పోరాటానికి మద్దతు తెలుపుతున్న దృశ్యం

# టిడిపి, బీఎస్పీల పార్టీల నాయకుల మద్దతు ఇవ్వాలని ఎఎన్ఎంల వినతి పత్రం..

**మద్దతు కాదు ప్రత్యక్ష పోరాటాలకు ముందుంటామన్న నాయకులు**





తమ నిరసనకు మద్దతు కోరుతూ బీఎస్పి ,టిడిపి నాయకులకు వినతి పత్రం ఇస్తున్న రెండవ ఎఎన్ఎంలు

**నారాయణపేటప్రతినిధి,ఆగస్టు30 ప్రభాతవార్త:** రాష్ట్రవ్యాప్తంగా సెకండ్ ఎఎన్ఎంల నిరసన కార్యక్రమం విస్తృతంగా కొనసాగుతుంది. అందులో భాగంగా ఏఐటియుసి ఆధ్వర్యంలో నారాయణపేట జిల్లా కేంద్రంలో వచ్చేనెల రెండవ తేదీన ఏఎన్ఎంల సమస్యల పరిష్కారం కొరకు రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహిస్తున్నామని ఎఎన్ఎంలు అన్నారు. ఏఐటియుసి కొండన్న ఆధ్వర్యంలో మక్తల్ మండల కేంద్రంలో ఉన్న తెలుగుదేశం పార్టీ నాయకులు మధుసూదన్‌రెడ్డికి, బీఎస్పీ పార్టీ జిల్లా అధ్యక్షుడు లక్ష్మినారాయణకు ఎఎన్ఎంలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ రాష్ట్రంలో కరోనా మహమ్మారి కబళించినప్పుడు ప్రజల ప్రాణాలకు మా ప్రాణాలు అడ్డంపెట్టి సొంత కుటుంబ సభ్యులను చూసుకున్నట్లు ప్రజలను చూడడం జరిగిందని, మా పిల్లలు, తల్లులు, భర్తలను అందరికి దూరంగా ఉంటూ ప్రజల బాగోగు కొరకు వైద్యం అందించడం కొరకు నిరంతరం పని చేయడం జరిగిందని కాని నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తమపై వివక్షత చూపుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## ఎంపికైన లబ్దిదారులకే డబుల్ బెడ్‌రూం ఇండ్లు కేటాయించాలి...

**అచ్చంపేట, ఆగస్టు 30 ప్రభాతవార్త:**అచ్చంపేట పట్టణంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇండ్లను అధికారులు లక్కీ డ్రా ద్వారా ఎంపిక చేయ బడిన లబ్దిదారులకే కేటాయించాలని కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు రఘురాం ఆధ్వర్యంలో ఆర్డీఓకు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పేద, మధ్య తరగతి ప్రజలకు న్యాయం జరగాలని కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేస్తుందన్నారు. లక్కీ డ్రా ద్వారా ఎంపికైన లబ్ధిదారులకు బిల్లులు ఇవ్వకపోతే కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ధర్నా, నిరసన కార్యక్రమాన్ని చేపడుతామని వారు హెచ్చరించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.



## పోలీస్‌స్టేషన్‌లో యునాని వైద్యశిబిరం..!!

**భూత్పూర్,ఆగస్ట్ 30,ప్రభాతవార్త :** భూత్పూర్ పోలీస్‌స్టేషన్‌లో బుధవారం ప్రభుత్వ యునాని వైద్య విభాగం ఆధ్వర్యంలో యునాని వైద్య నిపుణులు డాక్టర్ జహీరొద్దిన్ ఆధ్వర్యంలో వైద్యశిబిరం నిర్వహించారు.వైద్యశిబిరంలో పోలీస్ సిఐ రామకృష్ణతో పాటు ఎస్సై శ్రీనివాస్‌లకు డాక్టర్ జహీరొద్దిన్ వైద్య పరీక్షలు నిర్వహించారు.

## తైక్వాండో బెల్ట్ ఎగ్జామ్ సర్టిఫికెట్లు అందించిన జిహెచ్ఎం ప్రతాపరెడ్డి

**ధరూర్, ఆగస్టు 30 ప్రభాతవార్త :** మండల కేంద్రంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యా ర్థులకు జిహెచ్ఎం ప్రతాప్‌రెడ్డి తైక్వాండో కరాటే బెల్టుల సర్టిఫికెట్స్ అందజేయడం జరిగింది. తైక్వాండో స్టేట్ జనరల్ సెక్రెటరీ మాస్టర్ శ్రీహరి ఆధ్వర్యంలో గద్వాలలో జరిగిన బెల్ట్‌ఎగ్జామ్‌లో ధరూర్ మండల కోచ్ రషీదు ఆధ్వర్యంలో పాఠశాల విద్యార్థులు పాల్గొని ప్రతిభ కనబరిచి రెడ్ వన్ బెల్టుకు అర్హత సాధించారు. అందుకు సంబంధించిన సర్టిఫికెట్లను జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం బుధవారం ఉదయం విద్యార్థులకు అందజేశారు. కార్యక్రమంలో ఫిజికల్ డైరెక్టర్ శ్రీనివాసులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.



## ఆడబిడ్డ పెండ్లికి అభిమన్యురెడ్డి ఆర్థికసాయం..

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 30, ప్రభాతవార్త :** రాజాపూర్ మండలం దొండ్లపల్లి గ్రామానికి చెందిన మూలమడత రమేశ్ కూతురు నందిని వివాహానికి బీఆర్ఎస్ యువనేత, ఎంపీటీసీ చించోడ్ అభిమన్యురెడ్డి సొంత అన్నలా మారి ఆడబిడ్డకు పెండ్లి కానుకగా రూ.10వేల ఆర్థికసాయం ప్రకటించారు. ఈమేరకు అభిమన్యు యువసేన సభ్యులు బుధవారం పెండ్లి మండపానికి చేరుకొని పెండ్లి కూతురును ఆశీర్వదించి, రూ.10వేలు అందజేశారు. కార్యక్రమంలో లక్ష్మీదేవిరంజిత్‌గౌడ్, లింగమయ్య, పండ్ల చెన్నయ్య, శశిధర్, బాలస్వామి, మల్లేశ్, రమేశ్, శివలింగం, అంజి, సత్యం, భాస్కర్, రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.



## బాలాజీ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకున్న ఆరెకటిక సంఘం

**వీపనగండ్ల,ఆగస్టు 30,ప్రభాతవార్త:**వీపనగండ్ల మండల కేంద్రంలోని కల్వరాల గ్రామానికి చెందిన హెచ్.బాలాజీ (27) సంవత్సరాలు బ్లడ్ క్యాన్సర్‌తో సోమవారం మరణించారు. ఇతనికి ఆరు నెలల బాబు ఉన్నాడు.విషయం తెలుసుకున్న ఆరెకటిక సంఘం సభ్యులు మృతుని కుటుంబాన్ని పరామర్శించి, బాలాజీ అకాల మరణం మమ్మల్ని ఎంతో బాధించిందని, ఆరెకటిక సంఘంలో ఒక మంచి సభ్యుని కోల్పోయామని మృతుని కుటుంబానికి సంఘం నుండి పదివేల రూపాయలు ఆర్థిక సహాయం బాలాజీ తల్లి అయినా మీనా భాయ్‌కి అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆరెకటిక మండల అధ్యక్షుడు శివాజీ, ఉపాధ్యక్షుడు శంకర్, ప్రధాన కార్యదర్శి రాఘవేంద్ర, మండల గౌరవ అధ్యక్షుడు బాలాజీ,సంఘం నాయకులు శ్రీనివాసరావు, కోశాధికారి వెంకటరమణ, శ్రీనివాసులు,వెంకట్రావు,శివాజీ,గంగాజి ,శ్రీనివాస్, హరికృష్ణ,తదితర సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## బీఎస్పీ నాయకులు ముందస్తు అరెస్టు

**పెబ్బేరు,ఆగస్టు30,ప్రభాతవార్త:**ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఛలో సూర్యాపేటకు వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఘనాపురం కష్ణయ్య మాట్లాడుతూ, స్థానిక బీఆర్ఎస్ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఒక బిసి కుటుంబంపై 70 కేసులు పెట్టి నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు గుడిసె రాంబాబు, ఎల్లస్వామి, జె రాముడు,ఎర్రం భరత్, గంధం అరుణ్ కుమార్, గెడిసె వేణు,మనోహర్,రామచంద్రి, లోకేష,కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.



# కార్మికురాలి కుటుంబాన్ని ఆదుకోవాలి

## ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న డిమాండ్

**మక్తల్,ఆగస్టు 30 ప్రభాతవార్త:** సంగంబండ గ్రామానికి చెందిన భవన నిర్మాణ కార్మికురాలైన సొట్ట సువర్ణ ప్రమాదవశాత్తు పని చేస్తుండగా పాముకాటుకు గురై చనిపోయిందని ఆమె కుటుంబాన్ని ప్రభుత్వమే అన్ని విధాలుగా ఆదుకోవాలని ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి కొండన్న డిమాండ్ చేశారు. సంగంబండ గ్రామంలో భవన నిర్మాణ రంగ కార్మికురాలిగా పని చేస్తుండగానే పాముకాటు గురైందని మక్తల్ ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మరణించిందని ఆయన అన్నారు. మరణించిన సువర్ణ కుటుంబాన్ని ప్రభుత్వమే ఆదుకోవాలని కొండన్న డిమాండ్ చేశారు. బాధిత కుటుంబాన్ని కొండన్న పరామర్శించి తమ సంతాపాన్ని వ్యక్తం చేస్తూ ఆమె కుటుంబానికి సానుభూతిని తెలియపరిచారు. కార్యక్రమంలో మృతురాలు సువర్ణ కుటుంబ సభ్యులు, సువర్ణ భర్త తిమ్మప్ప గ్రామస్తులు సత్యరెడ్డి, ఎంపిటిసి తిమ్మప్ప, ఉపసర్పంచ్ కేశవరెడ్డి, గజలప్ప, ఏఐటియుసి భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుర్లపల్లి హనుమంతు, జిల్లా నాయకులు ఉప్పర్‌పల్లి కురుమప్ప, ఎల్.బాలు పాల్గొన్నారు.

# వెంకటేశ్వర్‌రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన కొత్తకోట సిద్ధార్థరెడ్డి



**మక్తల్,ఆగస్టు 30 ప్రభాతవార్త:** మక్తల్ కిరాణా మర్చంట్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటేశ్వర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన యువ నాయకులు కొత్తకోట సిద్ధార్థరెడ్డి తెలియజేశారు. మండల కేంద్రంలోకిరాణా జనరల్ స్టోర్ దగ్గరకు వెళ్లి శాలువాతో సన్మానం చేసి కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయురారోగ్యాలతో ఉండాలని రాబోయే కాలంలో ఇంకా ఉన్నత పదవులు అధిరోహించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రవిందర్, సిద్దు పాల్గొన్నారు.

# బీఎస్పీ నాయకుల అరెస్టు



బీఎస్పీ నాయకులను అరెస్టు చేసిన పోలీసులు

**నారాయణపేట ప్రతినిధి,ఆగస్టు 30 ప్రభాతవార్త:** బహుజన సమాజ్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఆర్ఎస్ ప్రవీణ్‌కుమార్ ఆదేశాల మేరకు సూర్యాపేటలో బిసి బిడ్డ అయిన వట్టెజానయ్య యాదవ్‌కుసంఘీ భావంగా జరిగిన అన్యాయాన్ని ప్రశ్నిస్తూ హైదరాబాద్ నుండి సూర్యాపేట వరకు 1000 కార్ల ర్యాలీతో ఉన్న కార్యక్రమానికి ధన్వాడ నుండి వెళ్తున్న బిఎస్పీ నాయకులను ధన్వాడ పోలీసులు ముందస్తుగా అరెస్టు చేయడం జరిగింది. అరెస్టు చేసిన వారిలో బహుజన్ సమాజ్ పార్టీ నారాయణపేట జిల్లా ఇంఛార్జి ఎలిగెండ్ల వెంకటేష్ ముదిరాజ్,ధన్వాడ మండల కోఆర్డినేటర్ గుర్రంరాజు,ధన్వాడమండల అధ్యక్షులుకావలిరవికుమార్ యాదవ్, మండల కోశాధికారి జడల బాలరాజు, మండల సోషల్ కన్వీనర్ తిరుమలేష్‌ను అరెస్టు చేశారు.

# సబ్ స్టేషన్‌ను ముట్టడించిన రైతులు



**కెటిదొడ్డి,ఆగస్టు 30 ప్రభాతవార్త:** బుధవారం ఉదయం మండల పరిధిలోని ఉమిత్యాల గ్రామ సమీపంలో ఉన్న 33/11 కెవి సబ్ స్టేషన్ నుండి రైతులకు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తామని చెప్పిన హామీని రైతులకు నెరవేర్చడం లేదని రైతులు తీవ్రంగా ఆందోళనకు గురయ్యారు. అదే విధంగా సబ్ స్టేషన్‌లో త్రీ ఫేస్ కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో కూడా తెలియని పరిస్థితిలో ఉన్న రైతులు వేసిన వరినాటు మడిలో నీరులేక సరైన సమయానికి వర్షాలు పడకపోవడంతో తీవ్ర ఇబ్బందులకు గురయ్యారు. ఈ పరిస్థితులలో త్రిఫేస్ కరెంటు కూడా సక్రమంగా సరఫరా లేదని వేసిన వరినాటు, పెట్టుబడులు పెట్టి ఎండిపోయే పరిస్థితి ఏర్పడుతుందని బాధతో ఉమిత్యాల సబ్ స్టేషన్ 33/11 కెవి నుంచి త్రీఫేస్ 24 గంటల కరెంటు సరఫరా రావడం లేదని సబ్ స్టేషన్‌ను కెటిదొడ్డి,ఉమ్మిత్యాల గ్రామాల రైతులు ముట్టడించడం జరిగింది. రైతులు వేసిన పంటలు ఎండిపోతాయని ఆందోళనతో ఉన్నతాధికారులు స్పందించి 24 గంటల కరెంటు సరఫరా చేయాలని రైతులు కోరారు. కరెంటు సమస్య ఇలాగే కొనసాగితే రాస్తారోకోలు చేయడానికి వెనుకాడబోమని రైతులు అన్నారు. కార్యక్రమంలో గ్రామస్తులు కె.కర్రెప్ప, తిమ్మప్ప, జమ్మన్న, గోనుపాడు, ఉరుకుంద రైతులు పాల్గొన్నారు.

# జడ్చర్లలో డ్రయోకలామస్ నింఫా

## ● అరుదైన పామును గుర్తించిన డా. సదాశివయ్య



**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 30 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలోని ఆలూరు రోడ్డులో ఉన్న మహాత్మా జ్యోతిభా పూలె వెనుకబడిన తరగతుల సంక్షేమ విద్యాలయం సమీపంలో ఒక అరుదైన పామును గుర్తించారు. అదే విద్యాలయంలో డా. బూర్గుల రామకృష్ణరావు ప్రభుత్వ డిగ్రీ కళాశాల వృక్షశాస్త్ర సహాయాచార్యుడు డా.బి. సదాశివయ్య శిష్యుడు బయాలజీ టీచర్‌గా పని చేస్తున్న దేవిలాల్ అనే వ్యక్తి దానిని పట్టుకుని సమీపంలో ఉన్న అడవిలో వదిలేసాడు. ఈ పాము సుమారు50 సెంటిమీటర్ల పొడవు వరకు పెరుగుతుందని,నల్లగా ఉండి తెల్లనిపట్టీలను కలిగిచాలా అందంగా ఉంటుందని, రాత్రివేళలో సంచరిస్తాయని, చూడటానికి కట్లపామును పోలి ఉంటుందని కానీ విషరహిత సర్పమని డా.సదాశివయ్య తెలిపారు.దీనిని శాస్త్రీయంగా డ్రయోకలామస్ నింఫా అని ఇది కోలుబ్రిడే కుటుంబానికి చెందినదని తెలిపారు. ఈ పామును మొట్టమొదటిగా 1803లో తమిళనాడులోని వెల్లూరు సమీపంలో గుర్తించారు. దీనిమెడపైన ఉన్న తెల్లని మచ్చ పెళ్లికూతురు మెడమీద ఉన్నఓణిలా ఉండటం మూలంగా దీనిని వెల్లూరు బ్రైడల్ స్నేక్ అని సాధారణంగా పిలుస్తారు. కేరళ,ఒరిస్సా,ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు రాష్ట్రాలలో దీనిని గుర్తించినా ఇప్పటివరకు ఈ పాముకు సంబంధించిన అనేక విషయాలు ప్రపంచానికి తెలియవు. ఎన్ని గుడ్లను పెడుతుంది ఎన్ని రోజులకుఅవి పిల్లలుగా మారుతాయి అనే ప్రత్యుత్పత్తి వివరాలు తెలియవు. వీటి మీద పరిశోధనలు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని సదాశివయ్య అభిప్రాయపడ్డారు. ఎలాంటి గోడలైనా సునాయాసంగా ఎక్కగలదని, బల్లులను ప్రధాన ఆహారంగా తీసుకుంటుందని తెలిపారు.

# తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేత



**అడ్డాకుల,ఆగస్టు 30 ప్రభాతవార్త:** అడ్డాకుల మండలం కందూరు గ్రామంలో గ్రామ పంచాయతీ శివారులో గ్రామకంఠంలో కాకుండా పట్టా పొలంలో గత 20,30 సంవత్సరాల నుండి స్థలాలను కొని ఇల్లునిర్మించుకొని గ్రామ పంచాయతీలో ఇంటి నంబర్ పొంది ఇంటి పన్ను చెల్లిస్తూ ఆధార్ కార్డు రేషన్ కార్డు, కరెంటు మీటర్ నల్ల కనెక్షన్ అన్ని అదే స్థలంలో ఉన్నాయి. కాని ఇండ్ల స్థలాలు అమ్మిన యజమానులు ఇప్పటికీ పట్టాదారులుగా ఉన్నరు. పట్టాదారులు ఇండ్ల వద్దకు వచ్చి ఇబ్బందులకు గురి చేయడం జరుగుతున్నది. కావున ఇండ్ల స్థలాలను గ్రామ కంఠంలో కలవాల్సిందిగా మండల తహసిల్దార్ ఝాన్సిరామ్‌కు వినతి పత్రం ఇచ్చారు. వీరితోపాటు సర్పంచ్ శ్రీకాంత్, రామలింగేశ్వరస్వామి దేవస్థాన చైర్మన్ రమేష్‌గౌడ్, ఇండ్ల యజమానులు 40మంది పాల్గొన్నారు.

# విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ



**కెటిదొడ్డి,ఆగస్టు 30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని గంగన్‌పల్లి గ్రామం ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న విద్యార్థినీ, విద్యార్థులకు కెటిదొడ్డి మండల ఎంపిపి మనోహరమ్మ చేతుల మీదుగా ఎస్‌జెఆర్ డిజిటల్ గద్వాల ఎస్. జనార్ధన్‌రెడ్డి సహకారంతో టై, బెల్టులు ఉచితంగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్. జనార్ధన్‌రెడ్డికి విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉమామహేశ్వర్, బిఆర్ఎస్ పార్టీ నాయకులు చక్రధర్‌రావు, జానీపాషా, లక్ష్మిరెడ్డి,ఉపాధ్యాయులు, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీ మాటలు విని మోసపోకండి

● నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ● గ్రామాల్లో పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన ఎమ్మెల్యే ● 5వ రోజు కొనసాగుతున్న ప్రజా ప్రస్థానంలో మర్రన్న పాదయాత్ర



మర్రన్న పాదయాత్ర నిర్వహిస్తున్న దృశ్యం

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ మాటలు విని మోసపోకండని, వాళ్లకు 50 ఏళ్ల అధికారమిస్తే చెయ్యని వాళ్లు ఇప్పుడు చేస్తారా అని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ప్రశ్నించారు. రాజకీయాల్లోకి రాక ముందే నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ప్రజలకు ఎన్నో సేవా కార్యక్రమాలు చేపట్టానని, 2012లో రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత ఎంజెఆర్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్నాననిఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి పేర్కొన్నారు. బుధవారం 5వ రోజు పదేళ్ల ప్రజా ప్రస్థానంలో మర్రన్న పాదయాత్రలో ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి బండపల్లి నుంచి పాదయాత్రను ప్రారంభించారు. గట్టురవిపాకుల, గట్టు నెల్లికుదురు, గౌరెడ్డిపల్లి, కమ్మరెడ్డిపల్లి, తెల్కపల్లి గ్రామాల్లో 13 కిలో మీటర్ల మేర పాదయాత్ర కొనసాగించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలకు తాగునీరు లేకుంటే మా ఎంజెఆర్ ట్రస్ట్ ద్వారా పేద ప్రజలకుట్యాంకర్స్ ద్వారాతాగునీటిని అందించానని గుర్తించారు. దాదాపుగా సుమారు 12వేల మందికి ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ అందజేశామని గుర్తుచేశారు. పేదల కడుపు నింపడానికి కేవలం రూ.5లకే ఉచిత మర్రన్న క్యాంటీన్ ద్వారా అందజేస్తున్నామన్నారు. ప్రజలు అభివృద్ధికి పట్టాం కట్టాలని ఆయన పేర్కొన్నారు. ఆయా గ్రామాల్లో ఎమ్మెల్యే నిర్వహించిన మర్రన్న పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పడుతున్నారని, బోనాలతో స్వాగతాలు పలికారు. అదే విధంగా గొర్రె పిల్లలను అందించి ఎమ్మెల్యేను సన్మానించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు తదితరులు ఉన్నారు.



ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డిని గొర్రె పిల్లతో సన్మానిస్తున్న దృశ్యం

# పరిశ్రమలకు సకాలంలో అనుమతులు ఇవ్వాలి

● మహబూబ్‌నగర్ రెవెన్యూ అదనపు కలెక్టర్ మోహన్‌రావు



సమావేశంలో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు 30 ప్రభాతవార్త:** వివిధ పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులకు సకాలంలో అనుమతులు ఇవ్వాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు అన్నారు. బుధవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని విడియో కాన్ఫరెన్స్ హాల్‌లో నిర్వహించిన జిల్లా పరిశ్రమల ప్రోత్సాహక కమిటీ, టిఎస్ఐ పాస్ సమావేశంలో ఆయా పరిశ్రమల ఏర్పాటుకు వచ్చిన దరఖాస్తులను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ టిఎస్ ఐపాస్ చట్టం 2014 ప్రకారం పరిశ్రమల శాఖతో పాటు, కాలుష్య నియంత్రణ మండలి, ఎలక్ట్రికల్, ఫ్యాక్టరీలు, కమర్షియల్ ట్యాక్స్, గ్రౌండ్ వాటర్, లేబర్ తదితర అన్ని శాఖలు వారి శాఖ తరపున ఇవ్వాల్సిన అనుమతులు సకాలంలో ఇవ్వాలని, నిర్దేశించిన సమయంలో ఇవ్వాలని చెప్పారు. కాగా 2016 నుండి ఇప్పటివరకు టిఎస్ ఐ పాస్ చట్టం కింద జిల్లాలో పరిశ్రమల స్థాపనకు 1561 దరఖాస్తులు రాగా, వాటిలో సుమారు 1300 కు పైగా దరఖాస్తులకు అనుమతులు ఇవ్వడం జరిగిందని 155 దరఖాస్తులు వివిధ కారణాల వల్ల తిరస్కరణకు గురయ్యాయని, తక్కినవి ప్రాసెస్‌లో ఉన్నట్లు అధికారులు వివరించారు. సమావేశంలోని టీ ప్రయిడ్ కింద ఎస్సీ,ఎస్టీ లబ్దిదారులకు ఐదు ట్రాక్టర్లు, ట్రాలీలు, ఎస్టీలకు 10, దివ్యాంగులకు ఒక దరఖాస్తు రాగా వాటికి సమావేశం అనుమతులు ఇచ్చింది. అలాగే తొమ్మిది కార్లు,నాలుగు బోర్లు, గూడ్స్,క్యారియర్లు మొత్తం 29 మంది లబ్దిదారులకు అనుమతులు మంజూరు చేసింది. జిల్లా పరిశ్రమల మేనేజర్ బాబురావుతో పాటు,సంబంధిత శాఖల అధికారులు సమావేశానికి హాజరయ్యారు.

# కాంగ్రెస్ నాయకులపై చేసిన వ్యాఖ్యలు సరికావు

## పోలీసులకు ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు



ఇటిక్యాల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసిన కాంగ్రెస్ నాయకులు

**ఇటిక్యాల,ఆగస్టు 30 ప్రభాతవార్త:** నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి రెండు రోజుల క్రితం బొప్పల్లి గ్రామంలో జరిగిన బిఆర్ఎస్ పార్టీ సమావేశంలో కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులను చేతులు కోస్తా, కాల్చేస్తామని అనుచిత వ్యాఖ్యలు చేశారని ఆ వ్యాఖ్యలు ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తూ ఆయనపై కేసు నమోదు చేయాలని బుధవారం రాష్ట్ర యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు శివసేనారెడ్డి, జిల్లా అధ్యక్షులు దీపక్ ప్రజ్ఞ ఆదేశాల మేరకు మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో ఎస్సై అశోక్‌బాబుకు అలంపూర్ తాలూకా యువజన కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ రవి ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ప్రజాస్వామ్యంలో ఎవరైనా ప్రశ్నించే హక్కు, తిరిగే హక్కు రాజ్యాంగంలో కల్పించబడింది కాంగ్రెస్ నాయకులను బహిరంగంగా విమర్శించడం సరికాదని ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ చేసిన వ్యాఖ్యలు తీవ్రంగా ఖండిస్తున్నామని వారు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో ఫిర్యాదులో పేర్కొన్నారు. ఫిర్యాదు ఇచ్చిన వారిలో కాంగ్రెస్ కార్యకర్తలు అంజి, సంపత్, వినోద్, రాజు, సంధ్యబాబు, అల్లా బకాష్ ఉన్నారు.

# కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలి



మాట్లాడుతున్న సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్ఎస్ రమేష్

**అమరచింత ఆగస్టు30 ప్రభాతవార్త:** దేశవ్యాప్తంగా అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం 26000 వేలు ఇవ్వాలని సుప్రీంకోర్టు తీర్పు చెప్పిన కేంద్ర , రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేయడంతో వైఫల్యం చెందాయని ఆయన అన్నారు. బుధవారం అమరచింత మండల కేంద్రంలో జిఎస్ భవనంలో ఏర్పాటు చేసిన అసంఘటిత కార్మికుల సమావేశంలో సమావేశంలో ఆయన మాట్లాడుతూ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కార్మికుల హక్కులను అణిచి వేయడానికి నాలుగు లేబర్ కోడులను అమలు చేయడానికి కేంద్ర ప్రభుత్వం కుట్ర పన్నిందని తక్షణమే కేంద్ర ప్రభుత్వం లేబర్ కోడు లను రద్దు చేయాలని ఆయన కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దేశంలో వివిధ ప్రభుత్వ కార్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్సోర్సింగ్ విధానాన్ని రద్దు చేసి ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఆయన డిమాండ్ చేశారు.అలాగే బీడీ,హమాలి,ట్రాన్స్పోర్ట్ కార్మికులకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఆదుకోవాలని ఆయన అన్నారు.అంగన్వాడి, ఆశా కార్యకర్తల ను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేస్తూ సెప్టెంబర్ 11న హైదరాబాదులో మహాధర్నా నిర్వాహిస్తున్నామని ఈ ధర్నాకు భారీగా హాజరుకావాలని ఆయన వారిని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు బుచ్చన్న, మహంకాళి ప్రభాకర్,సంధ్య, కాకి శీను,రవి, మల్లేష్, ప్రకారం, రాము, తిరుమలేష్, రమేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు రక్షాబంధన్ కానుకగా

# సిలిండర్‌పై రెండువందల రూపాయలు తగ్గింపు



ప్రధాని నరేంద్రమోడీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న దృశ్యం

**వనపర్తిటౌన్,ఆగస్టు30 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లా బిజెపి కార్యాలయంలో ప్రధానమంత్రి నరేంద్రమోడీ రక్షాబంధన్ పండుగ సందర్భంగా మహిళలకు కానుకగా సిలిండర్‌పై రెండువందల రూపాయలు తగ్గింపు మరియు ఉచిత ఉజ్వల గ్యాస్ సిలిండర్ కు 400 రూపాయలు తగ్గిస్తూ వెంటనే అమలు చేసినందుకు ప్రధానికి ధన్యవాదాలు తెలియజేస్తూ వారి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. గత కాంగ్రెస్ ప్రభుత్వంలో సిలిండర్ కోసానికి లైన్‌లో నిలబడి రోజులు తరబడిన సిలిండర్ వచ్చేది కాదు బ్లాక్లో అమ్ముకుని ప్రజలకు అందుబాటులో లేకుండా చేశారు. నేడు నరేంద్ర మోడీ బ్లాక్ అమ్మకాలను బందు చేసి మార్కెట్లో ఫోన్ కొడితే వచ్చేవిధంగా మోడీ చేశారు. దేశంలో గ్రామీణ పట్టణ ప్రాంతా పేద మహిళా కుటుంబాలకు ఉచిత ఉజ్వల సిలిండర్ లక్షలాది మందికి పంపిణీ చేశారు.ఆ సిలిండర్ ధర400కు తగ్గించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ని రాష్ట్ర బిజెపి కార్యవర్గ సభ్యులు బి.కృష్ణ సబిరెడ్డి వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ ఈ సందర్భంగా ప్రతి సిలిండర్ కాడ ప్రజల నుండి 300 వ్యాటును వసూలు చేస్తున్నారు. రాష్ట్రప్రభుత్వాన్ని మోడీ తగ్గించినట్టే మీరు 300 తగ్గించాలని బిజెపి డిమాండు చేస్తున్నాం. ఈ కార్యక్రమంలో శ్రీశైలం, శ్రీనివాస్ గౌడ్, పట్టణ అధ్యక్షులు బచ్చురాము, సీతారాములు, సుమిత్రమ్మ, కల్పన, కుమార్, బాబురావు, సుగురు రాము, రాయన్న సాగర్, నందిమల్ల రవి, ఓం ప్రకాశ్‌చారి, రఘు, శివ, బాలమని, రాము, శంకర్, సతీశ్, అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# పీయూ సైన్స్ డీన్‌గా రిజిస్ట్రార్ గిరిజ మంగతాయారు

**మహబూబ్‌నగర్ బ్యూరో,ఆగస్టు30 ప్రభాతవార్త:** పాలమూరు విశ్వవిద్యాలయం సైన్స్ డీన్‌గా రిజిస్ట్రార్ గిరిజను నియమిస్తూ ఉపకులపతి రాథోడ్ ఉత్తర్వులను జారీ చేశారు. అదేవిధంగా ఇటీవల జరిగిన పాలక మండలి భేటీలో ప్రొ॥ గిరిజను రిజిస్ట్రార్‌గా సెకండ్ టర్మ్ పదవి కాలాన్ని పొడిగిస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ సందర్భంగా అధ్యాపకులు డా. మధుసూదనరెడ్డి, ప్రొ॥ యాదగిరిస్వామి, డా. నూర్జహాన్, బోధనేతర సిబ్బంది వెంకటేశ్వర్లు, సూపరింటెండెంట్ రవి,కిరణ్, సత్యం తదితరులు ప్రొ॥ గిరిజకు శుభాకాంక్షలు తెలిపారు.



# ఏబీవీపీ ఆధ్వర్యంలో ఘనంగా రక్షాబంధన్



**వెల్దండ, ఆగస్టు 30 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం ఏబీవీపీ ఆధ్వర్యంలో రక్షాబంధన్ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించి విద్యార్థినులు విద్యార్థులకు రాఖీ కట్టారు. ఈ సందర్భంగా ఏబీవీపీ నగర కార్యదర్శి ఉమేష్ మాట్లాడుతూ నేను నీకు రక్షా... నీవు రక్షా, మనమిద్దరం దేశానికి రక్షణగా ఉంటూ అందరు కలిసి కట్టుగా ఉండాలన్నారు. కార్యక్రమంలో వంశీ, చరణ్, మధు తదితరులు ఉన్నారు.

# ఘనంగా రక్షాబంధన్



రక్షాబంధన్ వేడుకలు జరుపుకుంటున్న విద్యార్థులు

**చిన్నచింతకుంట,ఆగస్టు 30 ప్రభాతవార్త:** అన్నాచెల్లెళ్ల అనుబంధానికి ప్రతీకగా నిలిచే రక్షాబంధన్‌ను గురువారం మండలంలోని బండర్‌పల్లి జడ్పీ ఉన్నత పాఠశాలలో విద్యార్థులు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాలలోని విద్యార్థులు ఒకరికొకరు రాఖీలు కట్టుకొని స్నేహంతో, సోదరభావంతో మెల గాలని ప్రతిజ్ఞ చేశారు. మన సంస్కృతి సంప్రదాయాలకు ప్రతిబింబంగా నిలిచే రక్షాబంధన్ విద్యార్థులు ఆనందంగా జరుపుకున్నారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పార్టీలోకి భారీగా చేరికలు



కాంగ్రెస్ పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న జడ్పీ ఛైర్‌పర్సన్ సరిత

**కెటిదొడ్డి,ఆగస్టు 30 ప్రభాతవార్త:** గద్వాల జిల్లా జడ్పీ ఛైర్‌పర్సన్ క్యాంపు కార్యాలయంలో బుధవారం జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ సమక్షంలో కెటిదొడ్డి మండల పరిధిలోని యర్సన్‌దొడ్డి గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు కె.గోవిందు, ఉల్లిగెప్ప ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వీరిని కాంగ్రెస్ పార్టీ తాలూకా కో ఆర్డినేటర్ జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్ పార్టీలో చేరిన వారిలో ఆంజనేయులు,గోవిందు,గోపాల్,మల్లయ్య,హరికృష్ణ,భీమన్న, యమారెడ్డి, ఆంజనేయులు, కిష్టప్ప, వరప్ప, కృష్ణ పార్టీలో చేరారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీనాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, అమరవాయి కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# బస్సు సౌకార్యం కల్పించాలని డిపో మేనేజర్‌కు వినతి



**వెల్దండ,ఆగస్టు30 ప్రభాతవార్త:** మండల పరిధిలోని నారాయణపూర్, బర్కత్ పల్లి, గానుగట్టుతాండ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని సర్పంచ్ పత్యనాయక్, బీరయ్య, మాజీ సర్పంచ్ గోపాల్‌నాయక్‌ల ఆధ్వర్యంలో మహేశ్వరం డిపో మేనేజర్‌కు వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా గ్రామాలకు బస్సు సౌకర్యం లేక ప్రజలు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, ఆమనగల్లు వయా గానుగట్టుతాండ వరకు బస్సు నడిపి ప్రజల ప్రయాణాన్ని మెరుగుపర్చాలన్నారు. దీనికి మేనేజర్ సానుకూలంగా స్పందించారని, త్వరలోనే బస్సు రూట్‌ను పర్యవేక్షించి బస్సు సౌకార్యం కల్పిస్తామన్నారు.

# పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు

**వెల్దండ, ఆగస్టు 30 ప్రభాతవార్త:** పశువులకు గాలికుంటు వ్యాధి నివారణ ముద్దచర్మ టీకాలు తప్పనిసరిగా వేయించాలని బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు, వెల్దండ గ్రామ సర్పంచ్ యెన్నం భూపతిరెడ్డి అన్నారు. వెల్దండ మండల కేంద్రంలో పశువైద్య శాఖ ఆధ్వర్యంలో బుధవారం జిల్లా పశువైద్యాధికారి జీవి రమేష్, వైద్యులు శ్యాంసుందర్‌తో కలిసి సర్పంచ్ భూపతిరెడ్డి పశువులకు టీకాలు వేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ అవకాశాన్నిరైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎంపీటసీలుఉమా విజయేందర్‌రెడ్డి,జ్యోతి నిరంజన్, పశువైద్య సిబ్బంది ఉన్నారు.



## ఆడబిడ్డలకు రక్షాబంధన్ కానుక..

- సిలిండర్ ధర రూ.200 తగ్గించడంపై మోడీకి క్షీరాభిషేకం



క్షీరాభిషేకం నిర్వహిస్తున్న బీజేపీ నాయకులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, ఆగస్టు 30, ప్రభాతవార్త:** వంట గ్యాస్ ధరలు తగ్గించినందుకుగానూ జడ్చర్ల మండల కేంద్రంలో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీకి బీజేపీ శ్రేణులు క్షీరాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా అసెంబ్లీ నియోజకవర్గ ఇన్‌చార్జి మధుసూదన్ యాదవ్ మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ దేశంలోని 33కోట్ల పేద కుటుంబాలకు రూ.200లబ్ధి చేకూరేలా ఉజ్వల్ గ్యాస్ కనెక్షన్ ఉన్న 10కోట్ల మంది 400 రూపాయల అదనపు లబ్ధి పొందుతారని చెప్పారు. దేశ వ్యాప్తంగా ఆడబిడ్డలకు మోడీ రక్షాబంధన్ కానుకగా ఇచ్చారని పేర్కొన్నారు. కార్యక్రమంలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు సామలనాగరాజు, కౌన్సిలర్ కుమ్మరి రాజు, జిల్లా అధికార ప్రతినిధి సామల నర్సింహులు, రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కృష్ణయ్య, మహిళా మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి సాహితిరెడ్డి, మధు, జ్యోతి, శ్రీనివాస్‌గౌడ్, మురళిగౌడ్, పిట్టల నరేశ్, శివ, ముదిరాజ్ కిట్టు, చందు, వంశీ, శేఖర్, మహేశ్, శివ, అంజి, నవీన్‌చారి పాల్గొన్నారు.

## ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలి

**వెల్దండ, ఆగస్టు30 ప్రభాతవార్త:** యువత ఉచిత డ్రైవింగ్ లైసెన్స్‌ను సద్వినియోగం చేసుకోవాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు సుంకిరెడ్డి రాఘవేందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో సెప్టెంబర్ 1వ తేదీ కల్వకుర్తి బస్టాండ్, సెప్టెంబర్ 2 కల్వకుర్తి బస్టాండ్, సెప్టెంబర్ 3 ఆమనగల్లు బస్టాండ్, సెప్టెంబర్ 4 తలకొండపల్లి బస్టాండ్, సెప్టెంబర్ 5 కడ్తాల్ బస్టాండ్, సెప్టెంబర్ 6 మాడ్గుల బస్టాండ్ ఆవరణలో లైసెన్స్‌కు దరఖాస్తులు స్వీకరిస్తున్నామన్నారు. 18 ఏళ్ల నిండిన యువతీ, యువకులు 10వ తరగతి మెమో జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్‌లను తీసుకొచ్చి ఇవ్వాలన్నారు.

## బీఎస్పీ నాయకులు ముందస్తు అరెస్టు



**పెబ్బేరు, ఆగస్టు30 ప్రభాతవార్త:** ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు బహుజన సమాజ్ పార్టీ నాయకులు ఛలో సూర్యాపేటకు వెళ్లకుండా పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్ స్టేషన్ తరలించారు. ఈ సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు ఘనాపురం కష్ణయ్య మాట్లాడుతూ, స్థానిక బీఆంఎస్ మంత్రి జగదీశ్వర్ రెడ్డి ఒక బిసి కుటుంబంపై 70 కేసులు పెట్టి నానా ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. వచ్చే ఎన్నికల్లో తెలంగాణ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడుగుడిసె రాంబాబు, ఎల్లస్వామి, జె రాముడు, ఎర్రం భరత్, గంధం అరుణ్ కుమార్, గెడిసె వేణు, మనోహర్, రామచంద్రి, లోకేష, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులు సాగు పంటలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలి



ధర్మాపూర్‌లో పంటలను పరిశీలిస్తున్న వ్యవసాయ అధికారులు

**అమరచింత, ఆగస్టు30 ప్రభాతవార్త:** రైతులు తమ వ్యవసాయ పొలంలో సాగు చేసుకుంటున్న పంటలను ఆన్లైన్లో నమోదు చేసుకోవాలని జిల్లా వ్యవసాయ అధికారి సుధాకర్ రెడ్డి రైతులను కోరారు. బుధవారం అమరచింత మండల పరిధిలోని ధర్మాపూర్ గ్రామంలో రైతులు వేసుకున్న పంటలను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన పంటలనుఅన్లైన్లో నమోదు చేసుకోవడం వల్ల కొనుగోలు సమయంలో ఉపమోగపడుతుందని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన రైతులను కోరారు. రైతులు వేసుకున్న పంటలపై వ్యవసాయ అధికారులు రైతులకు అవగాహన కల్పించారు. మండల వ్యవసాయ అధికారి, వినయ్ కుమార్, మండల ఏఈఓ, హరితరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా చదువుల్లో ఉన్నతంగా రాణించాలి



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు30, ప్రభాతవార్త:** తల్లిదండ్రుల ఆశలకు అనుగుణంగా చదువుల్లో ఉన్నతంగా రాణించాలని ఎస్సై అంజాద్ అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఉర్దూ మీడియం హైస్కూల్ నందు అవగాహన సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యార్థులకు షీటీమ్స్, సైబర్ క్రైమ్, డయల్ 100, ట్రాఫిక్ రూల్స్, ఉమెన్‌సేఫ్టీ అంశాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ విద్యార్థులు సమయాన్ని వృథా చేయకుండా ప్రణాళిక ప్రకారం ముందుకెళ్లాలన్నారు. విద్యార్థి దశ నుంచి ప్రతి ఒక్కరూ లక్ష్యాలు అలవర్చుకొని పట్టుదలతో కష్టపడి ఉన్నతంగా రానించాలన్నారు. ఏదైనా ప్రమాద, అత్యవసర పరిస్థితుల్లో 100కు కాల్ చేసి పోలీస్ సహాయం పొందాలని సూచించారు. కళాశాలకు వచ్చిపోయే సమయంలో ఆకతాయిలు వేధిస్తే వెంటనే 100 కు గానీ, వనపర్తి షీ టీమ్ వాట్సాప్ నెంబర్ 6303923211 నంబర్ కాల్ చేయాలన్నారు. ప్రస్తుతం జరుగుతున్న సైబర్ నేరాలపై అవగాహనకలిగి ఉండాలని, విద్యార్థులు ఆన్లైన్ మోసాలు, బ్యాంక్ సేవల మోసాలె, వాట్సాప్, ట్విట్టర్స్‌పై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. బయట ఎటాంటిఇబ్బందులు ఎదురైనాపోలీసులను సంప్రదించి పరిష్కరించుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ తిరుపతిరెడ్డి, శ్రీనివాసులు, పోలీస్ సిబ్బంది, కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వామివారిని సన్మానించిన ఎమ్మెల్యే దంపతులు

**మాగనూరు, ఆగస్టు30 ప్రభాతవార్త:** మాగనూరు మండలం నేరడుగాం గ్రామ పశ్చిమాద్రి సంస్థాన విరక్తమఠం పీఠాధిపతి శ్రీ పంచమ సిద్ధలింగ మహాస్వాముల వారి జన్మదినాన్ని పురస్కరించుకుని మఠం ఆవరణలో నిర్వహించిన వేడకల్లో పాల్గొని స్వామివారికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం విద్యార్థులకు ఎమ్మెల్యే దంపతులు మిఠాయిలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో అత్యధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.




# గద్వాలలో ఒకే కుటుంబ పాలనకు స్వస్తి పలకాలి

**గద్వాల ప్రతినిధి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** మల్దకల్ మండల పరిధిలోని విఠలపురం గ్రామానికి చెందిన బిఆర్ఎస్, బిజెపి పార్టీ నాయకులు, తాజా, మాజీ వార్డు మెంబర్లు మల్దకల్, వీరన్న, చెన్నయ్యలతో మాజీ ఎంపిటిసి షేక్షాలి ఆధ్వర్యంలో తాలూకా కో ఆర్డినేటర్ జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ సమక్షంలో 200ల మంది కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి జడ్పీ ఛైర్‌పర్సన్ ఆహ్వానించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గద్వాల ప్రాంతం అభివృద్ధి చెందక పోవడానికి ఈ ప్రాంత యువతకు ఉపాధి అవకాశాలులేక ప్రజలకు పరిశ్రమలు లేకపోవడంతో తీవ్ర నష్టం వాటిల్లిందని, అందుకు ఈ ప్రాంతాన్ని ఒకే కుటుంబానికి చెందిన వారి చేతులలో బందీ అయిన గద్వాల ప్రజలకు విముక్తి కోసం గద్వాల మార్పు కోసమే గ్రామ ప్రజల నుంచి వచ్చి కాంగ్రెస్ పార్టీకి మద్దతుగా నిలుస్తున్నారని జడ్పీ ఛైర్‌పర్సన్ సరితమ్మ అన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు బండ్ల చంద్రశేఖర్‌రెడ్డి, అల్వాల రాజశేఖర్‌రెడ్డి, అమరవాయి కృష్ణారెడ్డి, మాజీ ఎంపిపి సవారమ్మగోవింద్, లత్తిపురం వెంకట్రామిరెడ్డి, ఎల్కూరు శేఖరయ్య, నరసింహులు, తిమ్మప్ప, మహబూబ్, సలీం, అక్బర్, అంజన్న, సురేష్, ఎర్ర తిమ్మన్న, చంద్రన్న, కురువ రాజన్న, చిన్న కిష్టన్న, శేఖర్, టి.కిష్టన్న, మద్దిలేటి, ఆచారి, పరుశ ఉన్నారు.



బైక్ ర్యాలీ నిర్వహిస్తున్న కాంగ్రెస్ నాయకులు



జడ్పీ ఛైర్‌పర్సన్ ఆధ్వర్యంలో పార్టీలో చేరుతున్న దృశ్యం

## పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలపై కలెక్టర్ సమావేశం



అధికారులతో మాట్లాడుతున్న కలెక్టర్

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** బుధవారం సాయంత్రం విడియో కాన్ఫరెన్స్‌లో అధికారులతో కలెక్టర్ కోయ శ్రీహర్ష సమావేశం నిర్వ హించారు. రాబోయే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలను విద్యుత్, మరుగుదొడ్ల సౌకర్యం, ర్యాంప్‌ల ఏర్పాట్లను చూసుకోవాలన్నారు. అలాగే సెప్టెంబర్ 2,3 తేదీలలో స్పెషల్ కంపైన్‌డేగా నిర్వహించడం జరుగుతోంది. కాబట్టి ఓటరు ఓటు నమోదు చేసుకున్నాడా లేదా అనేది చూసుకునేటట్లు చూడాలన్నారు. ఓటు సమయంలో ఓటరు ఎలాంటి ప్రలోభాలకు గురి కాకుండా తమ ఓటును వినియోగించుకునేటట్లు చూడాలన్నారు. ఓటు ప్రాముఖ్యతను తెలుపుతూ కొత్తగా ఓటు నమోదు చేసుకున్న వారికి తెలపాలన్నారు. అక్టోబర్ 1 నాటికి 2023 నాటికి 18 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వారిని ఓటుగా నమోదు చేయాలన్నారు. ఫామ్ 6 ద్వారా ఓటరునమోదు ఫామ్ 7 ద్వారా ఓటరు జాబితా నుండి తొలగింపులు, ఫామ్7 ద్వారా మార్పులు చేర్పులు చేసుకునే లాంటి విషయాలను ఓటర్లకు అవగాహన కల్పించాలన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అశోక్‌కుమార్, సూప రింటెండెంట్ సయ్యద్ ఉమర్‌పాషా, తహసిల్దార్‌ర్లు సింధుజ డిటి లత, స్కెక్టోరల్ అధికారులు శ్రీనివాస్, విజయలక్ష్మి పాల్గొన్నారు.

## క్రీడా స్ఫూర్తిని చాటాలి : ఎమ్మెల్యే చిట్టెం



క్రీడాకారులను పరిచయం చేసుకుంటున్న దృశ్యం

**మక్తల్, ఆగస్టు30 ప్రభాతవార్త:** తమ క్రీడలు ఆడేటప్పుడు తప్పనిసరిగా క్రీడా స్ఫూర్తిని పాటించాలని ఆటల్లో గెలుపోటములు సహజమని వాటిని సమానంగా తీసుకోవాలని ఎమ్మెల్యే చిట్టెం రామ్మో హన్‌రెడ్డి అన్నారు. బుధవారం మక్తల్ పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో జరిగిన మండల స్థాయి క్రీడా పోటీల ఎంపికలను ప్రారంభించి మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం క్రీడలకు ప్రోత్సాహం అందిస్తుందని దేశంలో ప్రభుత్వం చేయని విధంగా గ్రామాల్లో కూడా క్రీడా వేదికలను ప్రారంభించిందని త్వరలో క్రీడా పరికరాలు కూడా అందిస్తామని తెలిపారు. క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర స్థాయిలోనూ ప్రతిభ కనబర్చి మన ప్రాంతానికి పేరు తీసుకోవాలని కోరారు. ఉపాధ్యాయుడు ఆంజనేయులు మాట్లాడుతూ అండర్ 14,17 విభాగాలలో కబడ్డి, ఖోఖో, వాలీబాల్ క్రీడల్లో ఎంపిక నిర్వహిస్తామని త్వరలో వీరు జిల్లా స్థాయిలో జరిగే క్రీడల్లో పాల్గొంటారని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా యువజన క్రీడా అధికారి వెంకటేశ్‌శెట్టి, ఎస్సై పర్వతాలు, అమరెందర్‌రెడ్డి, వ్యాయామ ఉపాధ్యాయులు, విష్ణువర్దన్‌రెడ్డి, పరంజ్యోతి, రాజేశ్వరి, ఈశ్వర్, రూప, శ్రీవాణి, నరేష్, సౌమ్య పాల్గొన్నారు.

## హైకోర్టు ఆర్డర్‌ను ధిక్కరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలి

● సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా నాయకుల డిమాండ్



48/2 సర్వే నంబర్ స్థలాన్ని పరిశీలిస్తున్న దృశ్యం

**నారాయణపేట ప్రతినిధి, ఆగస్టు30 ప్రభాతవార్త:** హైకోర్టు ఆర్డర్‌ను ధిక్కరిస్తున్న అధికారులపై చర్యలు తీసుకోవాలని 48 సర్వే నంబర్లు తమ ప్లాట్ల దగ్గర పనిచేసుకుంటున్న లబ్ధిదారులను ఉట్కూర్ తహసిల్దార్ సతీష్ కుమార్, ఉట్కూర్ ఎస్సై గోకర్ భయభ్రాంతులకు గురి చేయడం సరైనది కాదని సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా టౌన్ కార్యదర్శి కంచె నారాయణ అన్నా రు. నారాయణపేట జిల్లా ఉట్కర్ మండలం వల్లంపల్లి శివారులో సర్వే నంబర్ 48/2లో గల 508 మంది లబ్ధిదారులకు ఇళ్ల స్థలాల కోసం 15 ఎకరాల భూమిని కేటాయించడం జరిగింది. కాని తెలంగాణ ప్రభుత్వం అభి వృద్ధి పేరుతో పట్టా సర్టిఫికెట్ కలిగిన ప్లాట్ యజమానులైన లబ్ధిదారులతో ఉన్న భూములను లాక్కునే ప్రయత్నం చేస్తున్న ప్రయత్నం చేస్తున్న సందర్భంలో స్థానిక అధికారులు లబ్ధిదారులను అనేక ఇబ్బందులకు గురి చేస్తున్నారు. హైకోర్టును ఆశ్రయించగా హైకోర్టు లబ్ధిదారుల దగ్గర ఉన్న పూర్తి వివరాలు స్వీకరించి లబ్ధిదారులవైపే న్యాయం ఉందని భావించి సర్వే నంబర్ 48/2 గల స్థలం లబ్ధిదారులకే చెందుతుందని తెలంగాణ హైకోర్టు ఉత్తర్వులు జారీ చేయడం జరి గింది. హైకోర్టు ఆర్డర్ కాపీలను జిల్లా అధికారులకు లబ్ధిదారులు అందజేయడం జరిగింది. హైకోర్టు ఆర్డర్ కాపీలను జిల్లా అధికారులకు లబ్ధిదారులు కేటా యించిన ప్లాట్ల దగ్గరికి వచ్చి, తమ ప్లాట్ల దగ్గర పనులు చేసుకుంటున్న లబ్ధిదారులను భయభ్రాంతులకు గురి చేయడమే కాకుండా ఉట్కూర్ ఎస్సై మీద కేసులు నమోదు చేస్తానని బెదిరించడం సరైన పద్ధతి కాది అన్నారు. స్థానిక ఎమ్మెల్యే ఎస్. రాజేందర్‌రెడ్డి, జిల్లా ఉన్నతస్థాయి అధికారులు ఇప్పటికైనా హైకోర్టు ఆర్డర్ను గౌరవించి లబ్ధిదారులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.

## కర్ణాటక ఎన్నిక ఫలితాలే పునరావృతం అవుతాయి

● జిల్లా ఎంపీటీసీ ఫోరం అధ్యక్షుడు ఇంద్రకంటి వెంకటేష్



కల్వరాలలో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో నాయకులు

**వీపనగండ్ల, ఆగస్టు 30, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల కేంద్రంలోని కల్వరాల గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ లో భాగంగా గ్రామంలో పర్యటించిన మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు. వీపనగండ్ల మండల కల్వరాల గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యక్రమంలో భాగంగా వీపనగండ్ల మండల, కల్వరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామంలో పర్యటించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే అమలె చేయబోయే సంక్షేమ పథకాల గురించి, అలాగే గతంలో మంత్రిగా జూపల్లి కృష్ణారావు మంత్రిగా ఉన్నప్పుడు గ్రామాన్ని అభివృద్ధి చేశారని మళ్ళీ కాంగ్రెస్ పార్టీకి అవకాశం ఇచ్చి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ రుణం తీర్చుకుందామని నాయకులు గ్రామ ప్రజలకు వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో వీపనగండ్ల మండల కల్వరాల గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ మండల రైతు సమన్వయ సమితి అధ్యక్షులుఏతం కృష్ణయ్య, వీపనగండ్ల మాజీ సర్పంచ్ గొడల బీరయ్య, కిసాన్ సెల్ అధ్యక్షుడు వెంకటరెడ్డి, రవీందర్, గోపి, మండలంలోని ఇతర ప్రస్తుత, మాజీ ప్రజాప్రతినిధులు, మండల, గ్రామ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, కాంగ్రెస్ పార్టీ కార్యకంలు పాల్గొన్నారు.

## ఓటు తీర్పుతో బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలపాలి

-అడ్డగోలు సంపాదనతో దిగజారిన రాజకీయాలకు తెరతీసిన సీఎం కేసీఆర్

-ప్రజల ఓట్లతో గెలిచి ఇతర పార్టీలోకి అమ్ముడు పోయిన నాయకులను గ్రామాల్లోకి రానివ్వకుండా తరిమికొట్టండి

- మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, ఆగస్టు30 ప్రభాతవార్త:** అడ్డగోలు సంపాదనతో సంతలో పశువుల మాదిరి నాయకులను కొనుగోలు చేస్తూ దిగజారిన రాజకీయాలకు సీఎం కేసీఆర్ తెరతీశారని, వచ్చే ఎన్నికల్లో ప్రజలు ఓటు తీర్పుతో బీఆర్ఎస్ పార్టీని బంగాళాఖాతంలో కలిపి బుద్ధి చెప్పాలని మాజీ మంత్రి వర్యులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జూపల్లి కృష్ణారావు పేర్కొన్నారు. బుధవారం కాంగ్రెస్ పార్టీ క్యాంప్ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా ప్రభుత్వంపై ప్రజా వ్యతిరేక పవనాలు వీస్తున్న నేపథ్యంలో ఎలాగైనా మళ్లీ అధికారంలోకి రావాలనే దుర్బుద్ధితో అవినీతి రాజకీయాలు చేస్తూ రాష్ట్ర స్థాయి నాయకులైతే రూ.100 కోట్లు తాలూకా స్థాయి నాయకులైతే పదుల కోట్లు మండల గ్రామ స్థాయి నాయకులకు లక్షల రూ॥లను ఎరవేస్తూ పార్టీలో చేర్చుకుంటున్నారని, అధికార పార్టీలోకి పోయేవారందరు అమ్ముడుపోయినట్లేనని ఆత్మగౌరవం ఉన్నోడు, ప్రజల కోసం ప్రజల పక్షాన ఉంటారన్నారు. అమ్ముడుపోయిన నాయకులపై గ్రామాల్లో ప్రజలు తిరగబడుతూ తిరిమికొట్టాలని ప్రజలకు జూపల్లి పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్రం ప్రపంచానికి ఆదర్శమంటూ ఉదరగొడుతున్న నాయకులు ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తూ అపహాస్యం చేస్తున్నారని, ఇందుకోసమేన ఎంతో మంది విద్యార్థులు అమరులయ్యిందా అని ఆయన ప్రశ్నించారు. ప్రజలు సంఘటితంగా శక్తిగా మారి ఉద్యమాలు చేసి తెలంగాణను సాధించినదని పాలకులను ప్రశ్నించారు. అధికారులను అడ్డం పెట్టుకొని అక్రమ కేసులు బనాయిస్తూ బెదిరింపులకు గురి చేస్తూ పార్టీల్లో చేర్చుకుంటున్నారని, సమయం వచ్చినప్పుడు అందరి భరతం పడుతామని హెచ్చరించారు. ప్రజాస్వామ్యం పరిడవిల్లాలంటే అమ్ముడుపోయిన నాయకులను గ్రామాల్లోకి రానివ్వకుండా ప్రజలు తిరగబడి తరిమికొట్టాలని, యువకులు, మేధావులు, విద్యావంతులు ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలపై స్పందించాలనిపిలుపునిచ్చారు. సమావేశంలో కాంగ్రెష్ పార్టీ సీనియర్ నాయకులు, ప్రస్తుత మరియు మాజీ ప్రజా ప్రతినిధులు, జూపల్లి అనుచరులు తదితరులు ఉన్నారు.

## కేజ్‌వీల్స్‌తో బీటి రోడ్డు పైన ట్రాక్టర్ నడిపితే కఠిన చర్యలు

**వీపనగండ్ల, ఆగస్టు30, ప్రభాతవార్త:** వీపనగండ్ల మండల ఎస్సై రవి ప్రకాష్ విలేకరులతో మాట్లాడుతూ. ట్రాక్టర్ యజమానులు కేజ్‌వీల్స్ తో బీటీ రోడ్డు పైన ట్రాక్టర్ నడిపితే ట్రాక్టర్ యజమాని పైన, ట్రాక్టర్ నడుపుతున్న డ్రైవర్ పైన చర్యలు తీసుకుంటామని వారు అన్నారు. బిటి రోడ్డు చెడిపోతుంది అని కావున బీటి రోడ్డు పైకి కేజ్‌వీల్స్ తో రావద్దని ట్రాక్టర్ యజమానులు డ్రైవర్లతగు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు.

ఎస్సై రవి ప్రకాష్ →




## కూరగాయలతోనే అధిక దిగుబడులు



**కోయిల్‌కొండ, ఆగస్టు30 ప్రభాతవార్త:** రైతుల పొలాల్లో కూరగాయలు సాగు చేసుకుంటే అధిక దిగుబడులు పొందుతారని ఎంపిపి శశికళ భీంరెడ్డి, జడ్పీటిసి విజయభాస్కర్‌రెడ్డి తెలిపారు. 26 బుధవారం మండలంలో ఉన్న కేశవాపూర్ గ్రామ పంచాయతీలో కేంద్రీయ సస్యరక్షణ కేంద్రం సహాయక సంరక్షణ రవిశంకర్ ఆధ్వర్యంలో రైతులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిపి, జడ్పీటిసిలు మాట్లాడుతూ కూరగాయలతో తక్కువ పెట్టుబడితో ఎక్కువ లాభాలు పొందవచ్చని వారు తెలిపారు. కూరగాయలకు తగిన సమయంలో పిచికారి చేస్తే కూరగాయల పంటలకు తెగుళ్లు రాకుండా ఉంటాయని తెలిపారు. అదేవిధంగా విత్తనశుద్ధిపై రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో సర్పంచ్ బత్తుల మొగులయ్య, సింగిల్ విండో ఛైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి, మండల రైతు కన్వీనర్ మల్లయాదవ్, జిల్లా రైతుకమిటి మెంబర్ శ్రీనివాసరెడ్డి, ఎంపిటిసి శ్రీధర్, కిశోర్ పాల్గొన్నారు.

## అభిలాష్ వద్దు.. జూపల్లి ముద్దు



జూపల్లికి మద్దతు తెలియజేస్తున్న దృశ్యం

**కొల్లాపూర్, ఆగస్టు 30 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం జూపల్లి కృష్ణారావు వెంటే మేముంటాం! అంటూ కొల్లాపూర్ నియోజకవర్గం పాన్‌గల్ మండల కేంద్రంలో తాలూకా యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వహీద్ అన్నారు. బుధవారం పాన్‌గల్ మండల కేంద్రంలో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావును కలిసి కాంగ్రెస్ పార్టీకి తమ పూర్తిమద్దతు ఉంటుందని తెలిపారు. మొన్నటి వరకు కాంగ్రెస్ పార్టీలో అభిలాష్‌రావు ఉన్నప్పుడు అనునిత్యం పార్టీ కొరకై తిరుగుతూ కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేస్తూ కృషిచేసిన అభిలాష్‌రావు వర్గీయులైన తాము స్వార్థ రాజకీయాలతో బిఆర్ఎస్ పార్టీలోకి వెళ్లిన అభిలాష్‌రావు అనుచరులమైన తాము మాత్రం కాంగ్రెస్ పార్టీలోనే కొనసాగుతామని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి వర్యులు జూపల్లి కృష్ణారావును కలిసి పూర్తి మద్దతు తెలిపారు. పాన్‌గల్ మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చేపట్టే కార్యక్రమాలపై పార్టీ బలోపేతానికి చేయాల్సిన విధి విధానాలపై మాజీ మంత్రి జూపల్లితో చర్చించారు. కొల్లాపూర్ కాంగ్రెస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించడానికి కృషి చేస్తామని వారు దీమా వ్యక్తం చేశారు. కార్యక్రమంలో మండలకాంగ్రెస్ పార్టీనాయకులు యూత్ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వహీద్, యూత్ కాంగ్రెస్ నాయకులు మహేష్, రమేష్, భాస్కర్, లాలయ్య, ప్రవీణ్, శ్రీను, కురుమూర్తి, సురెందర్ పాల్గొన్నారు.

## ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలి

వనపర్తి అదనపు కలెక్టర్ ఎస్.తిరుపతిరావు



**వనపర్తి ప్రతినిధి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** అక్టోబర్ 1 నాటికి 18 సంవత్సరాలు దాటిన ప్రతి యువత ఓటరు జాబితాలో పేర్లు నమోదు చేసుకోవాలని అదనపు కలెక్టర్ ఎస్.తిరుపతిరావు సూచించారు. బుధవారం ఉదయం వనపర్తిలోని స్కాలర్స్ డిగ్రీ కళాశాలలో స్వీప్ యాక్టివిటీ ద్వారా విద్యార్థులకు ఓటరు నమోదు, ప్రజాస్వామ్య వ్యవస్థ పై అవగాహన కల్పించారు.

## అరెస్టులతో బహుజన ఉద్యమాని ఆపలేరు

బొల్లి కురుమయ్య బీఎస్పీ మండల అధ్యక్షులు

**చిన్నంబావి, ఆగస్టు 30 ప్రభాతవార్త:** బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పిలుపు మేరకు ఛలో సూర్యాపేట నిరసన కార్యక్రమంలో పాల్గొనడానికి వెళుతున్న కొల్లాపూర్ నియోజకవర్గం బీఎస్పీ పార్టీ నాయకులను చిన్నంబావి మండల పోలీసులు అక్రమంగా అరెస్టు చెయ్యడానికి తీవ్రంగా ఖండిస్తున్నామని డిఎస్పి చిన్నంబావి మండల అధ్యక్షుడు బొల్లి కురుమయ్య అన్నారు. బుధవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేటలోమంత్రి జగదీశ్వర్‌రెడ్డి అనుచరులు బీఎస్పి నాయకుడు వట్టే జానయ్య యాదవ్ పై దాడి చెయ్యడం హేయమైన చర్య అని మంత్రి అరాచకాలుమితిమిరుతున్నాయని అన్నారు. అక్రమ అరెస్టులతో బహుజన ఉద్యమాని ఆపలేరని తెలంగాణ ప్రభుత్వం అక్రమ అరెస్టులతో బహుజన ఉద్యమాని ఆపలేడనే సత్యాని గ్రహించాలని అన్నారు. కొల్లాపూర్ నియోజకవర్గంలో వివిధ మండలాల్లో అక్రమంగా అరెస్టు చేసిన పార్టీ నాయకులను బేషరతుగా విడుదల చేయ్యాలనిడిమాండు చేశారు. ఈ కార్యక్రమంలో తాలుకా అధ్యక్షులు బూరుగులమునుస్వామి, బొల్లికురుమయ్య, తదితరులు పాల్గొన్నారు.

